17
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 18 ఆగస్టు 2024 | పేజీలు 10

## ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌కు మంత్రి ఆనం వీడ్కోలు

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లాలోని అక్షర విద్యాలయ క్యాంపస్, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం, స్వర్ణభారత ట్రస్ట్ 23వ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనంతరం పర్యటన ముగించుకుని రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం నుండి తిరుగు పయనమైన ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ దంపతులకు రాష్ట్ర మంత్రి ఇన్ వెయిటింగ్ నామినేట్ దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి సాదర వీడ్కోలు పలికారు. వీరికి విమానాశ్రయంలో మంత్రి ఆనం రామనారాయణ వేంకటేశ్వర స్వామి ప్రతిమను ఉపరాష్ట్రపతికి అందచేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఐజీ రాజీవ్‌కుమార్ మీనా, డిఐజీ షిమోషి బాజ్ పాయ్, ఎస్పీ సుబ్బరాయుడులు పాల్గొన్నారు.



## జిల్లా అభివృద్ధికి కార్యాచరణ
# ప్రణాళికలను సిద్ధం చేయండి

**పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సంబంధిత శాఖలు రానున్న ఐదేళ్లకు ప్రణాళికను సిద్ధం చేయండి... కలెక్టర్ సుమిత్‌కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** వికసిత్ ఆంధ్ర 2047లో భాగంగా జిల్లా అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నందు వికసిత్ ఆంధ్ర 2047లో భాగంగా కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనపై జిల్లాలోని వివిధ సంబంధిత జిల్లా శాఖల అధికారులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 దిశగా జిల్లాకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికలను 12 అంశాల ప్రాతిపదికన రూపొందించాలని జిల్లా స్థాయిలో వ్యవసాయ అనుబంధ రంగాలు, పరిశ్రమలు, సేవారంగం వారీగా సిద్ధం చేయాలని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో రైతులకు లాభసాటి దిశగా చేయవలసిన అంశాలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యత కలిగిన వారిని సిద్ధం చేయడం, టూరిజం, ఏకో టూరిజం అభివృద్ధి ఇలా ప్రతీ రంగంలో వృద్ధికి సంబంధిత శాఖల పరిధిలో సామర్థ్యాలను అంచనా వేసుకొని ఉన్న ప్రతికూలతలను మార్చడానికి తీసుకోవలసిన చర్యలపై దృష్టి సారించాలన్నారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రతి కుటుంబాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం

మిగతా 2లో

# రోడ్ల దుస్థితి చూడతరమా..!

**కూటమి ప్రభుత్వంపై కోటి ఆశలు**
**చెరువును తలపిస్తున్న రహదారులు**
**4720 కిలోమీటర్ల రోడ్ల మరమ్మత్తుకు సీఎం డిప్యూటీ సీఎం గ్రీన్ సిగ్నల్**



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వానొస్తే గ్రామీణ రోడ్ల దుస్థితి దారుణంగా మారిపోతున్నాయి. ఏళ్ల తరబడి మరమ్మత్తులకు నోచుకోకుండా రోడ్లు ఛిద్ర మైపోతున్నాయి. వానొస్తే ఆ రోడ్లలో వర్షపు నీరు నిలిచిపోయి వాహన చోదకుల రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. వర్షపు నీరునిల్వ కారణంగా అటువైపు వెళ్లే వాహన చోదకులకు రోడ్ల దుస్థితి తెలియకుండా కింద పైన పడి లేచి వెళ్తుంటారు. గత ప్రభుత్వంలో రోడ్లను బాగు చేయించాలని జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు రోడ్లపై పడుకుని నిరసనను తెలియ జేసినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకుండా పోయింది. దీని కారణంగా రోడ్లు మరింత దుస్థితికి చేరుకున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టడంతో గ్రామీణ రోడ్లకు మహార్దశ లభిస్తుందని పలువురికి ఆశలు రేకెత్తించాయి. దీనికితోడు ఇటీవల జరిగిన కలెక్టర్ల సమా వేశంలో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ ఈ ఆర్థిక సంవత్సరంలో 4721 కిలోమీటర్ల రోడ్ల మరమ్మత్తు నిర్మాణపనులను చేపట్టనున్నట్లు చెప్పడంతో కూటమి ప్రభుత్వంలో రోడ్లు బాగుపడే పరిస్థితి



మిగతా 2లో

# ప్రభుత్వ చెరువు కట్ట కాలువ కబ్జా..!

**ఆ స్థలం ప్రజా అవసరాలకి ఉపయోగించాలి... స్థానికులు**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ తనపల్లి గ్రామంలో నల్లమాని కాలువ గ్రామానికి సంబంధించిన 33/2 సర్వే నెంబర్‌లో చెరువు కట్ట కాలువకు సంబంధించిన చెరువు పరంబోకు87 సెంట్లు భూమి కలదు. అందులో కొంతమంది కొంత భూమిని ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణాలు చేపట్టారు. మిగతా ఉన్న భూమిలో గత వారం రోజులుగా ఆక్రమణ నిర్మాణాలు ప్రయత్నించడంతో గ్రామస్తులు రెవెన్యూ సిబ్బంది వచ్చి అడ్డుకొని, ఆక్రమణ నిర్మాణాలు ఆపారు. అక్కడున్న ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు సర్వే చేసి స్వాధీన పరుచుకుని స్థానికంగా ఉన్న ప్రజా అవసరాలకు ఉపయోగించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇలాంటి భూ కబ్జాలు తనపల్లి గ్రామపంచాయతీలో చాలా ఎక్కువగా జరుగుతున్నాయని, ఇలాంటి వారిపైన రెవెన్యూ అధికారులు చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరడం జరిగినది. వీఆర్‌ఓ బాబ్జీని వివరణ కోరగా ఎన్నికల సమయంలో మేము హడావిడిగా ఉన్నందువల్ల కొంతమేర ఆక్రమణ జరిగింది వాస్తవం. దీనిపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆక్రమణలు తొలగిస్తామన్నారు.



# కలెక్టరేట్‌లో సుందరీకరణకు చర్యలు చేపట్టండి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** కలెక్టరేట్‌లో సుందరీకరణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కలెక్టరేట్ ఆవరణాన్ని పరిశీలించి ఆవరణలో గల వివేకానంద భవన్, జ్యోతిరావ్ పూలే భవన్, అంబేద్కర్ భవన్‌లు చుట్టూ ఉన్న విశాలమైన ప్రాంతంలో గల పిచ్చి మొక్కలను తొలగించి సుందరీకరణ పనులు చేపట్టాలని హార్టికల్చర్ డీడీ మధుసూదన్ రెడ్డిని ఆదేశించారు. కలెక్టరేట్‌లో పచ్చదనం పెంపునకు అవసరమైన పనులు త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



## జిల్లా అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఇందులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు అయ్యే పథకాలు పేదరికాన్ని తగ్గించేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, డ్వామా పిడి రాజశేఖర్, పిఆర్, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇలు, చంద్రశేఖర్, ఉమామహేశ్వర రెడ్డి, విజయకుమార్ సిపిఓ సాంబ శివారెడ్డి, జిల్లా వ్యవసాయ,ఉద్యాన వన, పశు సంవర్ధక శాఖల అధికారులు మురళీ కృష్ణ, మధుసూదన్ రెడ్డి డాక్టర్ ప్రభాకర్, డీఈఓ దేవరాజులు, సమగ్ర శిక్ష ఏ పి సి వెంకటరమణ రెడ్డి, డీఆర్డీఏ పీడీ తులసి, జడ్పీ సీఈఓ గ్లోరీయ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అన్నదానం



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కుమారుడు ఆరణి మదన్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా శనివారం తిరుపతి విష్ణు నివాసం ఆటో ట్యాక్సీ యూనియన్ల అధ్యక్షుడు రాజేష్‌యాదవ్ ఆధ్వర్యంలో 1000 మందికి పైగా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజేష్ యాదవ్, కృష్ణ యాదవ్, ఆనంద్ బాబు, శంకర్ యాదవ్, రాజేష్ నాయక్, పోలయ్య, మురళి, సన్నీ, శెట్టిపల్లి శరన్ రాయల్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో షాడో ఎఫ్ఏలుగా మేట్లు

**మేట్లుకు లాగిన్ ఎఫ్ఏలను తొలగించే ప్రయత్నం.. అధికారులు స్పందించాలని ఫిర్యాదు**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో షాడో ఎఫ్ఏలుగా మేట్లు బాధ్యతలు తీసుకుంటున్నారని స్థానికులు మండిపడుతున్నారు. అధికారకంగా ఉన్న క్షేత్ర సహాయకులను పక్కన పెట్టి మేట్ల లకు లాగిన్ ఇచ్చేది ఏందని మండలంలోని ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ఎప్పుడూ లేని విధంగా ఏ శాఖలో లేని విధంగా ఈ ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకంలో క్షేత్ర సహాయకులను ఎందుకు చిన్నచూపు చూస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండలంలో 24 పంచాయతీల్లో 9010 జాబ్ కార్డులు ఉన్నాయి. ప్రతి ఏటా సుమారు 7.12 కోట్లు పైగా ఉపాధి జరుగుతుంది. ఈ శాఖలో ఏపీఓగా పనిచేస్తున్న ఓ అధికారికి మరికొద్ది నెలలోనే ఉద్యోగ విరమణ చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కొత్తవారిని క్షేత్ర సహాయకులుగా నియమించి తనదైన శైలిలో మలుచుకుంటూ అవినీతి అక్రమాలకు పాల్పడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏపీఓ ఓ వైసీపీ బడా నాయకుడుతో చేతులు కలిపి ఉపాధి హామీ అవినీతి కి తెర లేపుదామని ఏపీఓ ప్రయత్నం చేయగా అతను ఒప్పుకోక పోవడంతో అవినీతికి పులుస్టాప్ పడింది. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఉపాధి హామీలో జరుగుతున్న అవకతవకలపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




## రోడ్ల దుస్థితి చూడతరమా...!

(మొదటిపేజీ తరువాయి)

ఉందని ప్రజలు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**ఈ రోడ్లకు మోక్షం లభించేనా...** మండలంలోని వెదురు కుప్పం నుండి చంద్రగిరి వెళ్లే మార్గం పలుచోట్ల అధ్వానంగా తయారై రాకపోకల సమయంలో వాహన చోదకులు పడరాని పాట్లు పడుతున్నారు. మండల పరిధిలోని మొండి వెంగనపల్లి, బలిజి మొండి వెంగనపల్లి, కమ్మ కండ్రిగ, బ్రాహ్మణపల్లి రోడ్ల మార్గం ఛిద్రంగా తయారైంది. బ్రాహ్మణపల్లి నుండి కురికుప్పం వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బ తినడంతో అటువైపు వాహనాల్లో వెళ్లేవారు తిరిగి వస్తారన్న గ్యారెంటీ లేకుండా వెళుతుండటం గమనార్హం. నల్ల వెంకన్న పల్లి క్రాస్ నుండి కలిమిచేను వెళ్లే మార్గం, నల్ల వెంకన్న పల్లి నుండి చింతలకుంట వెళ్లే మార్గం, జక్కిదొన క్రాస్ నుండి మొ రవా వెళ్లే వైపు రోడ్డు, దేవర గుడిపల్లి క్రాస్ నుండి ఆడారెడ్డిపల్లి వెళ్లే రహదారి, రెడ్డిపల్లి క్రాస్ నుండి జాండ్లపేట వైపు వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారై బాటసారులతోపాటు వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. వెదురు కుప్పం నుండి చిత్తూరు రోడ్డు వర్షం వస్తే చెరువును తలపిస్తున్నాయని పలువురు వాపోతున్నారు. దేవళం పేట ఇండియన్ బ్యాంక్ సమీపంలో రోడ్డు అధ్వానంగా తయారై వర్షపు నీటితో కుంటలాగా తయారైంది. ఈ రహదారిలో రోజుకు వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ఎప్పుడువే ఉపద్రవం ముంచుకొస్తుందోనని పలువురు ఆవేదనలను వెల్లబుస్తున్నారు.

**కూటమి ప్రభుత్వంతోనే కోటి ఆశలు...** గత ప్రభుత్వంలో అధ్వానంగా అయిన రోడ్లను పట్టించుకోకపోవడంతో కూటమి ప్రభుత్వం రోడ్లపై ప్రత్యేక దృష్టిని సారించి రోడ్లను బాగు చేయిస్తుందని ప్రభుత్వంపై కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు.



## అత్యాచార ఘటనపై వైద్యుల నిరసన గళం



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కలకత్తాలో జూనియర్ డ్యూటీ డాక్టర్‌పై జరిగిన అత్యంత పాశవికంగా అత్యాచారంచేసి,హత్య చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ హేయమైన ఘటనపై దేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య వర్గాలు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు శనివారం వైద్యులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. నిరసనలో భాగంగా శాంతిపురం మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మరియు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో, ప్రభుత్వ ఆసుపత్రు లలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

వైద్యులు మాట్లాడుతూ భారత దేశంలో వైద్యరంగంలో నూటికి 70 మంది మహిళలే ఉన్నారని, అటువంటి మహిళలకు రక్షణ లేకపోతే, విధులను నిర్వహించడం కష్టం అవుతుందని, అత్యాచార ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మమితా దేవ్నాథ్‌కు కన్నీటి నివాళులర్పిస్తున్నామని తెలియజేశారు. ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చట్టాలు రావాల్సిన అవసరం ఉందన్నారు. బలమైన చట్టాలు ఉన్నప్పుడే ఇటువంటివి జరగకుండా నిరోధించగలరని వైద్యులు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ప్ల కార్డులతో తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో డాక్టర్లు శివకుమారి, ఉషారాణి, వంశీకృష్ణ, ప్రసాద్, నర్సులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో, కారు ఢీ... పలువురికి గాయాలు

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజక వర్గం బంగారుపాళ్యం మండలం కె.జి.సత్రం వద్ద జాతీయ రహదారి పై వి.కోట మండలం నడమంద్రంకు చెందిన బంధువులు యాదమరి మండలం ఓటేరుపల్లి నుండి స్వంత గ్రామానికి ఆటోలో తిరిగి వస్తూ ఉంటే పలమనేరు నుండి చిత్తూరువైపు వేళ్ళు చున్న కారు ఢీకొనడంతో ఆటోలో ఉన్న శివ, సురేష్, చిన్నమ్మ, రాజేష్, తదితరులకు గాయాలు కావడంతో 108పైలెట్ కృష్ణమూర్తి, అమ్ములు వారిని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. పూర్తి వివరాలు పోలీసు దర్యాప్తులో తెలియాల్సి ఉంది.



# సీఆర్ఓ, సప్తగిరి వసతి సముదాయాలు టీటీడీ ఈఓ తనిఖీలు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమలలోని సప్తగిరి సత్రాలు, సిఆర్ఓ కార్యాలయాన్ని టీటీడీ ఈఓ జె.శ్యామలరావు, అడిషనల్ ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీధర్‌తో కలిసి శనివారం తనిఖీలు చేశారు మొదట సప్తగిరి సత్రాలు వద్ద గదులను పరిశీలించి కారిడార్లు, బాత్‌రూమ్‌లలో పరిశుభ్రత, స్విచ్‌బోర్డులు, జలప్రసాదం, పరువులు, పరుపులు, మంచాలు, బెడ్‌షీట్లను ఆయన పరిశీలించారు. గదులను ఆధునీకరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, డీప్‌క్లీనింగ్ చేపట్టాలని అధికారులను ఈవో ఆదేశించారు. తరువాత యాత్రికులతో ఈఓ మాట్లాడి కౌంటర్ల వద్ద గదుల కేటాయింపు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం సెంట్రల్ రిసెప్షన్ కార్యాలయంలో భక్తులకు గదుల కేటాయింపు ప్రక్రియను ఆయన పరిశీలించారు ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డు, ఇన్ఫర్మేషన్ కియోస్క్‌లను తనిఖీ చేయడంతోపాటు కర్ణాటక, కళ్లకురిచి నుంచి వచ్చిన భక్తులతో ఈఓ మాట్లాడారు. భక్తుల సౌకర్యార్థం తిరుమలలో ఎన్నీ గదులు అందుబాటులో ఉన్నాయనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రదర్శించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పిఎసిలలో యాత్రికులకి లాకర్లు ఎన్ని అందుబాటులో ఉన్నాయనే విషయం అనౌన్స్‌మెంట్లు చేయాలని, తద్వారా వాటి లభ్యతను బట్టి అవసరమున్న



భక్తులకు కేటాయించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ-2 సత్యనారాయణ, ఈఈలు వేణుగోపాల్, శ్రీనివాసులు, డీఈ (ఎలక్ట్రికల్) చంద్రశేఖర్, డిప్యూటీ ఈఓఆర్2 హరీంద్రనాథ్, విజిఓలు రామ్ కుమార్, సురేంద్ర, ఏఈఓ నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు



## తిరువణ్ణామలైకు ప్రత్యేక బస్సులు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తమిళనాడు రాష్ట్రంలోని పుణ్యక్షేత్రం అయిన తిరువణ్ణామలైకు మన రాష్ట్రంలోని తిరుపతి జిల్లా నుంచి ప్రత్యేకంగా బస్సులను నడుపుతున్నట్లు తిరుపతి ఆర్టీసీ రీజనల్ మేనేజర్ చెంగల్ రెడ్డి ఒక ప్రకటనలో వివరించారు. తిరుపతి డిపో, సత్యవేడు, వెంకటగిరి, సూళ్లూరుపేట, పుత్తూరు, కాళహస్తి డిపోల నుంచి సుమారు 200 బస్సులను నడుపుతోందని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఈనెల 18 నుంచి 19 వరుకు ఈ ప్రత్యేకమైన బస్సులు ఉంటాయని ప్రకటనల్లో తెలిపారు.

## కోరం లేక మండల సర్వసభ్య సమావేశం వాయిదా

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు ప్రజా ప్రతినిధులకు మండలంలోని అధికారులకు ఇన్చార్జ్ ఎంపీడీఓ అబ్దుల్ రహీం సమాచారం ఇవ్వడం జరిగింది శనివారం రోజు సమావేశం నిర్వహించడం కోసం ఎంపీడీవో అని ఏర్పాట్లు చేయడం జరిగింది. వైయస్సార్ పార్టీకి చెందినవారు ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు కావడంతో ఈ సమావేశాన్ని జరగనివ్వకుండా అడ్డుకుంటామని తెలుగుదేశం పార్టీ శ్రేణులు నుండి సమాచారం ఉందని గ్రహించి పుంగనూరు రూరల్ సీఐ రాంభూపాల్  మండల ప్రజా పరిషత్ కార్యాలయం చుట్టూ భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. మండల బాడీకి సంబంధించి నవారు కాకుండా ఏ ఒక్కరిని లోపలికి రానీకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. టిడిపి వారు ఘర్షణకు వస్తారని తెలుసు కున్న ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచులు, ఎంపీటీసీలు ఏ ఒక్కరు సమావేశానికి రాకపోవడంతో ఎంపీడీఓ అబ్దుల్ రహీం కోరంలేదని మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేశారు. మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డితో చర్చించి పది రోజులు తర్వాత మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు.

## ఛాయాపురంలో ప్రత్యేక పూజలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాయల్‌చెరువు సమీపంలోని చాయాపురంలో వెలిసి ఉన్న శనేశ్వరాలయంలో శనివారం శనిత్రయోదశి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజలకు పరిసర గ్రామాల నుంచి భక్తులు పోటెత్తారు ఆలయ ధర్మకర్త ఉంగరాల సుబ్రహ్మణ్య శర్మ స్వామి వారికి తైలాభిషేకం నిర్వహించారు అనంతరం వివిధ రకాల పుష్పాలు నూతన వస్త్రాలు స్వామివారిని అలంకరించారు. శని నివారణ హెూమాలు, గోపూజ నిర్వహించారు. త్రయోదశ పూజలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు.

## రాజనాల బండపై సత్య ప్రమాణాల జోరు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని రాజనాలబండపై శనివారం సత్యప్రమాణాల జోరు కొనసాగింది. ఈ ప్రాంతం నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి విశేషసంఖ్యలో భక్తులు తరలివచ్చి రాజనాలపై వెలసిన ప్రసన్నఆంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించారు. కొందరు సొమ్ము పోగొట్టుకున్న వారు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు. అనుమానితులు అధిక సంఖ్యలో తరలివచ్చి సత్య ప్రమాణానికి పూనుకున్నారు.  ఆలయ ప్రధానఅర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయాన్నే అభిషేకం, అలంకరణ గావించారు. సత్యప్రమాణాలకు వచ్చిన భక్తులు స్వామి వారి మహిమలు తెలుసుకొని ప్రమాణాలు చేశారు. టీటీడీ అధికారులు, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులు ఐక్యమత్యంగా ఉండడమే యూనియన్‌కు బలం

### చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పాత్రికేయలంతా కలిసికట్టుగా ఐక్యమంతంగా ఉండటమే యూనియన్‌కు  ప్రధాన బలమని చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 67వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిత్తూరు కలెక్టర్ ఛాంబర్‌లో  ఏపీడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో  జిల్లా కన్వీనర్ ఎం.లోక నాథన్, చిత్తూరు ప్రెస్‌క్లబ్ కమిటీ  సంయుక్త ఆధ్వర్యంలో పాత్రికేయుల సమక్షంలో కలెక్టర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ దశాబ్దాల  చరిత్ర ఉన్న ఏపీడబ్ల్యూజే నాయకుల పోరాటాలు మరిచిపోలేనివన్నారు చిత్తూరు జిల్లాలో పాత్రికేయుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, పాత్రికేయులకు ఎలాంటి సమస్యలు వచ్చినా అందుబాటులో ఉండి వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ప్రెస్‌క్లబ్ కార్యదర్శి అశోక్ కుమార్, ఉపాధ్యక్షుడు మహేష్, సంయుక్త కార్యదర్శి షకీల్, కోశాధికారి పవన్, సీనియర్ జర్నలిస్టులు వీరరాఘవులు నాయుడు, శివప్రసాద్ పాల్గొన్నారు.

## జగన్‌కు దళితుల గురించి మాట్లాడే హక్కు లేదు

### మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో నా ఎస్సీలు, నా ఎస్టిలు,  నా బిసిలు అని మేలు చేస్తున్నట్లు  దొంగ ప్రేమ నటించి చివరికి మొండి చేయి చూపించిన మాజీ సీఎం జగన్ కు దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని టీడీపీనేత మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదరావు రావు గత వైసిపి ప్రభుత్వంపై మండిపడ్డారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శనివారం మీడియా ముందు ఆయన మాట్లాడుతూ కుండాకోర్, కబ్జాపూర్, ముండాకోర్, హత్యకోర్ రాజకీయాలు చేసిన గత ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని దళిత సంఘాలు కలిసి వైసీపీ ప్రభుత్వ అరాచకాలపై దళితులకు చేసిన దగాపై కోర్టును ఆశ్రయించాలని పిలుపునిచ్చారు. దళితులను అత్యాచారాలు, హత్యలు చేసిన వారిని ప్రజాప్రతినిధులుగా కొనసాగించడం ఎంతవరకు సమంజసమని జగన్‌ను ప్రశ్నించారు. మాల, మాదిగలంతా అన్నదమ్ములమన్నారు. సుప్రీంకోర్టు వర్గీకరణపై ఇచ్చిన తీర్పు ఆశాజనకంగా ఉందని తెలిపారు. ఇదిఎవరి గెలుపుకాదని, రాజ్యాంగం గెలుపని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన అధికజనాభా ఉన్న మాలలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మాజీ మంత్రి చింతా మోహన్ మాట్లాడిన మాటల పట్ల ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా తాను మాట్లాడిన మాట చింతా మోహన్ అభిప్రాయానికి అనుగుణంగానేఉందని సమాధానం ఇచ్చారు. ఎందుకంటే చింతామోహన్ కోరినట్లు ఫస్ట్ ప్రిఫరెన్స్ మాలలకి ఇమ్మని తరువాతే తమ మాదిగలకు అవకాశం ఇమ్మని కోరుతున్నామన్నారు. తాను 30ఏళ్ల మొక్కును తీర్చుకోవడానికి తిరుమలకు వచ్చానని మీడియాకు తెలిపారు. వైసీపీ దళితులకు చేసిన మోసం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉన్న కూటమి ప్రభుత్వం దళితులకు మంచి చేస్తుందని కొనియాడారు. సమావేశంలో టిడిపి నాయకులు రిటైర్డ్ ఎస్పీ పీసీ.స్వామి, వాలముని, గంగాధరం, రామచంద్ర, బాలాజీ, సుబ్బయ్య, రమేష్ పాల్గొన్నారు.

## వైద్యురాలి దుర్ఘటనపై నిరసన



**గుడిపాల, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో ఉన్న జూనియర్ డాక్టర్ మౌమిత ,ముష్కరులు చేతిలో గ్యాంగ్ రేప్ గురై హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మండల వైద్యాధికారి డాక్టర్ సంధ్య తెలిపారు. డాక్టర్ సంధ్య మాట్లాడుతూ వెంటనే నిందితున్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రాణాలు కాపాడే డాక్టర్లు మా  ప్రాణాలకు రక్షణ లేకపోవడం 78 సంవత్సరాల స్వతంత్ర భారత వణికి అర్థం లేదని డాక్టర్ సంధ్య తెలిపారు. కోవిడ్ సమయంలో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఎంతో దేశ ప్రజల ప్రాణాలు కాపాడిన మహిళా డాక్టర్ల పట్ల ఎంత హేమంగా ప్రవర్తించి పుష్కరాలను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ సందర్భంగా 17వ తేదీ ఉదయం నుండి 18 ఉదయం వరకు వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు డాక్టర్ సంధ్య తెలిపారు. కేంద్ర స్థాయిలో వైద్యుల ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, చంద్రశేఖర్, జబ సెల్వి ,వెంకటేష్, మరియు వైద్య బృందం పాల్గొన్నారు.

## కోలాటం బృందం గజ్జల పూజ

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గంలోని బంగారుపాళ్యం మండలం గుంతూరు హరిజనవాడలో శ్రీరామ కోలాటం బృందం వారిచే ఘనంగా గజ్జల పూజ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంకు జిల్లా, రాష్ట్ర కోలాటం నిర్వాహకులు హాజరయ్యి గజ్జల పూజ యొక్క విశేషతను గ్రామ ప్రజలందరికీ కూడా వివరించారు. ఈ పూజకి ముఖ్య అతిథిగా వారి ఆహ్వానం మేరకు హాజరయ్యి తొలి పూజ చేసి పూజ మొదలు పెట్టడం జరిగినది. తదుపరి కోలాట బృందం వారిచే, కోలాటం మొదలుపెట్టి ఆ దేవునికి పూజలు చెయ్యడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ యువనాయకులు భాష్యం వంశీ చౌదరి వారి సతీమణి భాష్యం బిందు, ఎక్స్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధుసూదన్ నాయుడు వారి సతీమణి రమాదేవి ముఖ్య అతిథులుగా, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆరు జిల్లాల్లో 18 వేల ఎకరాలు దోచిన వైసీపీ నాయకులు జైలుకు పోవడం ఖాయం

### శ్రీకాళహస్తి నియోజకవర్గంలోనే 12 వేలు ఎకరాలు కబ్జా

### భారీ భూకబ్జాలపై బీజేపీ నేతల ఆరోపణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** రాయలసీమలోని ఆరుజిల్లాలను కలుపుకుని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంతో సహా మొత్తం 18వేల ఎకరాలను దోపిడీ చేసిన సంఘటనలు ఎన్నో. కూటమి ప్రభుత్వం పాలనలోకి వచ్చాక బాధితులు వెలుగులోకి వచ్చారని.. ఈ భూదోపిడీ దారులు జైలుకి పోవడం తథ్యమని.. బీజేపీ నేతలు కోలా ఆనంద్ , సామంచి శ్రీనివాస్, డాక్టర్ దగ్గుపాటి శ్రీహరిరావు తెలియజేశారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శనివారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ కేవలం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రస్తుతం ఆరువేల ఎకరాలకు సంబంధించి దోపిడి దందాపై సాక్షాదారాలతో సహా తమ వద్ద ఉందని తెలియజేశారు. వైసిపి ఐదేళ్ల పాలనలో డీకేటి, ప్రభుత్వ, దేవాదాయ శాఖ తదితర భూములను ఆక్రమిం చుకున్నారని ఆరోపించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎలక్షన్ కు రెండుమాసాల ముందు పేద రైతుల దగ్గర ఎకరా 6లక్షలకు కొనుగోలు చేసి దానిని ఈ మధ్యకాలంలోనే 60 లక్షల వరకు అమ్ముకున్నారని భారీ కుంభకోణాన్ని తెలియజేశారు. ఫ్యాన్ పార్టీ పాలనలో ఆనాటి తిరుపతి జిల్లా కలెక్టర్ పాత్ర ప్రధానమైనదన్నారు. మాజీ సీఎం జగన్ ఆధ్వర్యంలోనే ఇదంతా జరిగిందన్నారు. ఇలాంటి ఎన్నో కుటుంబ కోణాలు రాష్ట్రవ్యాప్తంగా జరిగాయి. కాబట్టే ఓటర్లు వైసీపీకి చెల్లు చీటీ ఇచ్చి ఇంటికి సాగనంపారని కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని కొనియాడారు.





ఇంటింటికీ నీటి కుళాయి సర్వే ను పరిశీలిస్తున్న నగరపాలక సంస్థ కమిషనర్ అరుణ

## ప్రతి ఇంటికీ శుభ్రమైన నీరు సరఫరా చేయడమే లక్ష్యం

### - నగర కమిషనర్ డా. జె.అరుణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** ప్రతి ఇంటికి శుభ్రమైన నీరు అందించడమే ప్రధాన లక్ష్యమని నగర పాలక సంస్థ కమీషనర్ అరుణ పేర్కొన్నారు. శనివారం నగరంలో జరుగుతున్న ఇంటింటికీ నీటి కుళాయి సర్వే ను నగర కమిషనర్ డా. జె అరుణ పరిశీలించారు. ఇందులో భాగంగా టెలిఫోన్ కాలనీలో పర్యటించారు. వార్డు అమినిటీ, అడ్మిన్ కార్యదర్శులు ఇంటింటికి నీటి కుళాయి సర్వే చేస్తున్న తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి కొళాయి ద్వారా నీటిని అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సర్వే నిర్వహిస్తుందని ఈ సర్వే క్షేత్రస్థాయిలో పక్కాగా నిర్వహించాలన్నారు. కార్యదర్శులు ప్రతి ఇంటికి వెళ్లి సదరు ఇంటికి కుళాయి కనెక్షన్ ఉందా లేదా ఉంటే రికార్డుల్లో నమోదయిందా లేదా, కుళాయి ఉండి రికార్డుల్లో నమోదు కానివి, రికార్డుల్లో నమోదయి ఉండి కనెక్షన్ లేనివి, నీరు ఏ సమయంలో సరఫరా అవుతుంది వంటి వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటికి శుభ్రమైన నీరు సరఫరా చేయాలనే లక్ష్యంతో చేస్తున్న ఈ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సర్వేను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రమణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలతో చిరంజీవిగా నిలచిన కస్తూరి రత్నం

- రాష్ట్ర మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి
- సేవా కార్యక్రమాలతో పరస కస్తూరి రత్నం వర్ధంతి
- పాల్గొన్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, నెలవల సుబ్రహ్మణ్యం మొదలగు నేతలు

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఏఎల్‌సిఎం గ్రౌండ్ నందు మాజీ మంత్రి డాక్టర్ పరసారత్నం సతీమణి పరసా కస్తూరి రత్నం 4వ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ స్వర్గీయ పరసా కస్తూరి రత్నం పేరిట మాజీ మంత్రి డాక్టర్ పరసా వెంకటరత్నం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలతో ఆమె మన మధ్య లేనప్పటికీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని, గతం నుంచి కూడా ప్రరసా దంపతులు సామాన్య ప్రజానీకంతో మమేకమవుతూ వారి సమస్యలను పరిష్కరించడానికి ముందుండేవారని, రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి పరసా వెంకటరత్నం ప్రజల మనిషిగా పేరు సంపాదించుకున్నారని కనుక భవిష్యత్తులో కూడా వీరు ప్రజాసేవ చేయడంలో ముందుండాలని కోరారు. తన అర్ధాంగి భౌతికంగా దూరమైనప్పటికీ ఆమె ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవ చేస్తున్న పరసా వెంకటరత్నం సేవలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి కొనియాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్గీయ పరస కస్తూరి రత్నంతో చిన్నప్పటినుంచి తనకున్న అనుబం ధాన్ని గుర్తు చేసుకుంటూ ఆమె పేరిట చేస్తున్న సేవా కార్యక్రమాలకు తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తమలాంటి ఎంతోమంది యువ నాయకత్వానికి పరసా కస్తూరి రత్నం ఆశ యాలు అనుసరించదగ్గ మార్గదర్శకాలని తెలిపారు. మాజీ మంత్రి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కస్తూరి రత్నం తనకు ఆత్మీయ సోదరి లాంటిదని, తన రాజకీయ ప్రస్థానంలో ఆమె సూచనలు సల హాలు తీసుకోవడం జరిగిందని ఆమె ప్రతిక్షణం పేద ప్రజల అభ్యు న్నతి గురించే ఆలోచించే వారిని తెలిపారు. పర్సా కస్తూరి రత్నం భౌతికంగా మన మధ్య లేనప్పటికీ పరసా వెంకటరత్నం ఆమె ఆశ యాలను కొనసాగిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనం దంగా ఉందని పేర్కొన్నారు. పరస కస్తూరి రత్నం నాలుగో వర్ధంతి సందర్భంగా శనివారం నిర్వహించిన మెడికల్ క్యాంపునకు వంద లాది మంది ప్రజలు పాల్గొని తమ తమ ఆరోగ్య సమస్యలపై వైద్యుల చేత పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ పరస వెంకటరత్నం, ఆయన కుమార్తె షాలిని అల్లుడు సతీష్ చంద్రల సారధ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, సూళ్లూరుపేట శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, జనసేన పార్టీ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్, వీరితో పాటు పై కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వందలాదిగా ప్రజలు పాల్గొన్నారు.





## నూతన విజ్ఞాన విధానంపై అవగాహన పెంచుకోవాలి

### - తిరుపతి ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుపతి, నవవిష్కర్ టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్‌తో కలిసి, ఇండియా స్పేస్ వీక్ 2024 నేషనల్ స్పేస్ డే వేడుకల్లో భాగంగా ఆగస్టు 17 ఒక ముఖ్యమైన కార్యక్రమాన్ని వివిధ పాఠశాలల్లోని విద్యార్థులకు నూతన విజ్ఞాన విధానంపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కె.ఎన్. ఐఐటీ తిరుపతి డైరెక్టర్ సత్యనారాయణ హాజరై ప్రసంగించారు. శ్రీహరికోట ఎస్‌డిఎస్‌సిలోని సాలిడ్ మోటార్స్ ప్రొపెల్లెంట్ కాంప్లెక్స్ చీఫ్ జనరల్ మేనేజర్ డాక్టర్ టివి రమణా రెడ్డి ఇస్రోలో సౌకర్యాలపై అంతర్దృష్టిని అందించారు. బెంగుళూరు ఇస్రో ప్రధాన కార్యాలయంలో శాటిలైట్ నావిగేషన్ ప్రోగ్రామ్ ఆఫీస్ అసోసియేట్ డైరెక్టర్ ఇండస్ట్రీ ఇంటర్‌ఫేస్ డాక్టర్ మనీష్ సక్సేనా ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలల నుండి వెయ్యి మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు, వారు క్విజ్‌లు, పెయింటింగ్ ప్రాజెక్ట్ ఎగ్జిబిట్‌లు వంటి కార్యక్రమాలలో నిమగ్నమయ్యారు. విజేతలకు బహుమతులు అందించి ఆనాటి ఉత్సాహాన్ని నింపారు. ఐఐటిటి నిఫ్ డైరెక్టర్ డాక్టర్ రోషన్ శ్రీవాత్సవ కూడా హాజరయ్యారు, ఈ ఈవెంట్‌ను విద్యా మరియు వైజ్ఞానిక మనస్తత్వం యొక్క గుర్తించదగిన కలయికగా గుర్తుచేస్తుంది. యువ తరంలో ఆవిష్కరణలు ఉత్సుకతను పెంపొందించడంలో అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానం విద్యా సంస్థల పాత్రను ఈ సమావేశం హైలైట్ చేసింది. ఇటువంటి సంఘటనలు అంతరిక్ష పరిశోధనలో భారతదేశం సాధించిన విజయాలను జరుపుకోవడమే కాకుండా భవిష్యత్ శాస్త్రవేత్తలు ఇంజనీర్లను దేశం యొక్క అంతరిక్ష ప్రయత్నాలకు దోహదపడేలా ప్రేరేపిస్తాయన్నారు.



## స్టార్ ఎయిర్ లైన్స్ విమానం రద్దు చేయడంతో విమానాశ్రయంలో ప్రయాణికులు నిరసన

**రేణిగుంట, మేజర్ న్యూస్:** ముందస్తు సమాచారం అందించకుండా విమాన సర్వీస్ రద్దు చేయడంతో రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో నిరసనకు దిగిన ప్రయాణికులు. స్టార్ ఎయిర్ లైన్స్ విమానం శనివారం ఉదయం 10.45 నిమిషాలకు చేరుకొని తిరిగి 11.15 నిమిషాలకు బెల్గాంకు వెళ్లాల్సిన స్టార్ ఎయిర్ లైన్స్ విమానం రద్దు చేయడంతో 45 మంది ప్రయాణికులు సిబ్బందిపై అసహనం వ్యక్తం చేస్తూ ప్రయాణికుల నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ప్రయాణికులు మీడియాతో మాట్లాడుతూ స్టార్ ఎయిర్ లైన్స్ సిబ్బంది నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తు ఎటువంటి ప్రయత్నమయ ఏర్పాట్లు కూడా కల్పించలేదని అవేదన వ్యక్తం చేశారు.తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరిగి వెళుతున్న సమయంలో స్టార్ ఎయిర్ లైన్స్ సిబ్బంది ఇలా వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు.



## జాతీయ ఎస్టీ కమీషన్ మెంబర్ జాతోతు హుస్సేన్‌కి స్వాగతం పలికిన ఎస్పీ

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ఒక సమావేశంలో పాల్గొనడానికి శనివారం విచ్చేసిన జాతీయ ఎస్టీ కమీషన్ మెంబర్ జాతోతు హుస్సేన్ కి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్సా దర స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, అదనపు ఎస్పీలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రోడ్డు దాటేది ఎలా సారు....?

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రోడ్డు దాటేది ఎలా సారు అంటూ మండలంలోని వడ్డీ పాలెం గ్రామానికి చెందిన ప్రజలు రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు. నాయుడుపేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారిపై ఆరు లైన్ల రోడ్డు విస్తరణలో భాగంగా మండలంలోని వడ్డిపాలెం వద్ద రోడ్డు పక్కన బారికేడ్లు ఏర్పాటు చేశారు.దీంతో గ్రామస్తులు రోడ్డు పై కి వచ్చి బారికేడ్ల నిర్మాణ పనులను వారు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు దాటాలంటే ఇబ్బందిగా ఉందని సర్వీస్ రోడ్డు పూర్తయిన తర్వాత బారికేడ్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు తెలిపారు.రోడ్డు దాటాలంటే కిలోమీటర్ దూరం వెళ్లి రోడ్డు దాటాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు అన్నారు.స్కూల్ వ్యాను లోపలికి రాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వారు మండిపడ్డారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు, రోడ్డు నిర్మాణం చేపడుతున్న మెగా కాంట్రాక్టు అధికారులు వెంటనే స్పందించి గ్రామస్తులకు తగు న్యాయం చేయాలని కోరుతున్నారు.



# ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ దంపతులకు ఘన స్వాగతం

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ దంపతులకు ఘన స్వాగతం పలికిన మినిస్టర్ ఇన్ వెయిటింగ్, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామ నారాయణరెడ్డి రేణిగుంట విమానాశ్రయానికి శనివారం ఉదయం9.35 గం.లకు చేరుకున్న భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ దంపతులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మినిస్టర్ ఇన్ వెయిటింగ్ గా నామినేట్ చేయబడిన దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామ నారాయణరెడ్డి ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, ఐజీ రాజీవ్ కుమార్ మీనా, డిఐజీ షిమోషి బాజ్ పాయ్, ఎస్.పి సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డా. శిరీష తదితర అధికారులు ప్రజాప్రతినిధులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం ఉప రాష్ట్రపతి నెల్లూరు జిల్లాలోని అక్షర విద్యాలయ క్యాంపస్ , స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం , స్వర్ణ భారత ట్రస్ట్ 23 వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనుటకు 9.58 గం.లకు హెలికాప్టర్ లో బయల్దేరి వెళ్ళారు. వీరి వెంట మంత్రి వర్యులు ఆనం రామ నారాయణరెడ్డి మినిస్టర్ ఇన్ వెయిటింగ్ హోదాలో ఉప రాష్ట్రపతి వెంట హెలికాప్టర్ లో బయల్దేరి వెళ్ళారు.







ఫోటో. విజేతలకు బహుమతులను ప్రధానం చేస్తున్న ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

## జల్లికట్టు విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే గురుజాల

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** చిత్తూరు నగర పరిధి లోని స్థానిక 13వ వార్డు మాపాక్షి నందు శనివారం జల్లికట్టును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఎమ్మెల్యే తండ్రి చెన్నకేశవులు నాయుడు పాల్గొన్నారు. టిడిపి నాయకులు, నిర్వాహకులు స్థానిక ప్రజలు ఘనంగా ఆహ్వానించి సన్మానించారు. పోటీ అనంతరం విజేతలకు చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ బహుమతులను ప్రధానం చేశారు. తెలుగుదేశం నాయకులు వసంత కుమార్, వెంకటేష్ యాదవ్, స్థానిక తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు

# పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**రేణిగుంట, శ్రీసిటీ మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 19 న శ్రీసిటీలో పలు పరిశ్రమలకు భూమి పూజ, ప్రారంభోత్సవాలు చేయనున్న నేపథ్యంలో అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం నందు జిల్లా కలెక్టర్ ఎస్పీ సుబ్బరాయు డుతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ముందస్తు భద్రత సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. 8 పరిశ్రమ లకు భూమి పూజ, 16 పరిశ్రమల ప్రారంభానికి, 5 పరిశ్రమలకు ఎంఓయులు గౌ.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నారని తెలుపుతూ కలెక్టర్ అధికారులకు ఈ సందర్భంగా సూచిస్తూ హెలిప్యాడ్ ఏర్పాట్లు, అక్కడ షేడ్, భద్రత ఏర్పాట్లు సక్రమంగా చేపట్టాలని సూచించారు. శ్రీ సిటీ సమీపం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి ముఖ్య మంత్రి రోడ్డు మార్గాన శ్రీసిటీ లోని బిజినెస్ సెంటర్‌కు చేరుకుని భూమి పూజ, ప్రారంభోత్సవాలు పూర్తి అయిన తర్వాత ముఖ్య మంత్రి ఫాక్స్ కాన్ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమైతారని తెలిపారు. అనంతరం పలువురు పరిశ్రమల సిఈఓ లతో సమా వేశంలో పాల్గొంటారని అన్నారు. కాన్ఫరెన్స్ హాల్ నందు, భూమి పూజ, పరిశ్రమలను ప్రారంభించనున్న ప్రాంతంలో మైక్ ఏర్పాట్లు, పవర్, అధునాతన అంబులెన్స్ ఏర్పాటు, భద్రత తదితర ఏర్పాట్లు ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ భద్రతా పరమైన అంశాలలో ఎలాంటి రాజీ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ శ్రీ సిటీలో జరుగుతున్న పలు ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు కులశేఖర్, విమల కుమారి, ఆర్డీఓ కిరణ్ కుమార్, జోనల్ మేనేజర్ ఏపీఐఐసి చంద్ర శేఖర్, జిల్లా ఇంఛార్జి పరిశ్రమల శాఖ అధికారి, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, ఆర్ అండ్‌బి ఎస్ఈ మధుసూధన్ రావు, శ్రీసిటీ ప్రతినిధులు పీ. ముకుంద రెడ్డి రెసిడెంట్ డైరెక్టర్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.



### హత్యాచారానికి పాల్పడిన వారిని

# కఠినంగా శిక్షించాలి

### - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఇటీవల కలకత్తా నగరంలో ఆర్ జి కర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో డ్యూటీలో ఉన్న పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్ పై అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. శనివారం చిత్తూరు నగరం లోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు ఇతర సిబ్బంది కలకత్తా లోని ఆర్ జి కర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో అత్యాచారం గావించబడిన యువ వైద్యురాలికి న్యాయం చేయాలనే నినాదంతో చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో డాక్టర్లు చేపడుతున్న నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ యువ వైద్యురాలి పై ఆటవికంగా అత్యాచారంకి పాల్పడి హత్య చేసిన వారు ఎంతటి ఎవరైనా సరే కఠినంగా శిక్షించి ఇక పై ఎవరైనా ఇలా చేయలంటే భయపడే విధంగా శిక్ష విధించాలని అన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు చేపట్టిన నిరసనకు సంఘీభావం తెలుపుతున్న ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

## ఎస్వీ యూనివర్సిటీలో పచ్ఛధనం పరిశుభ్రత

**తిరుపతి, రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాల యంలో శనివారం పచ్చదనం పరిశుభ్రత తిరుపతికి తలమానికమైన శ్రీ వెంకటే శ్వర యూనివర్సిటీలో కార్యక్రమాన్ని భూపతి నాయుడు ప్రారంభించారు. మెకా నిక్ ఇంజనీరింగ్ విభాగంలో రిజిస్టర్ భూపతి నాయుడు పర్యటించారు. నెలలో ఒక్కరోజు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని చేస్తారని తెలియజేశారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో మూడవ శనివారం రోజు ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని రిజిస్టర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఈ విభాగంలో ఐసి ప్రొఫెసర్ అరుణ, మనోజ్ సింగ్, మీడియా కోఆర్డినేర్ రవిచంద్ర సూపర్డెంట్, ఎం సి విజయ్ కుమార్, నూర్ భాషా ,వివేక్ పాల్గొన్నారు.



## శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయంలో శని ప్రదోష పూజలు

**పుత్తూరు, మేజర్‌న్యూస్ :** శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం నందు శని మహాప్రదోష పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. శని మహాప్రదోషం సందర్భంగా శ్రీ నందీశ్వర స్వామి వారికి, శ్రీ వాల్మీకేశ్వర స్వామి వారికి ఏకకాలంలో శనిప్రదోష పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి అమ్మవార్లను, ప్రదోష నందీశ్వరస్వామి వారిని వెండి కావచాలతో మరియు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు, మహాదీపారాధనలు నిర్వహించారు. ఈ శని మహా ప్రదోష పూజలకు ప్రసాదం ఉభయదారులుగా నింద్ర శ్రీనివాస మిల్క్ ఎండీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి రామచంద్రా రెడ్డి ఆలయ మర్యాదలతో దర్శనం ఏర్పాట్లు చేసి స్వామి వారి ప్రసాదములు అందించారు. శని మహాప్రదోషం సందర్భంగా దేవస్థానం సాంస్కృతిక కళావేదిక నందు చెన్నై కారంభాక్కం-పోరూరు కు చెందిన శ్రీ కళాలయ అకాడమీ భరతనాట్య కళాశాల గురువులు ఏ జయశ్రీహరిణి ఆధ్వర్యంలో భరతనాట్య కార్యక్రమం కన్నుల విందుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## ఉన్నత పాఠశాలకు కంప్యూటర్లు వితరణ

**గూడూరు, మేజర్‌న్యూస్ :** గూడూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నాత పాఠశాలకు పూర్వ విద్యార్థి చదలవాడ మురళీధర్ కంప్యూటర్లు అందచేశారు. శనివారం రోటరీ క్లబ్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సైబరాబాద్ అధ్యక్షుడు, సాఫ్ట్వేర్ ఇంజనీర్ మురళీధర్ పిడిజి మునిగిరీష్ సహకారంతో అందించారు. గూడూరు రోటరీ క్లబ్ అధ్యక్షుడు బండి శ్రీధర్ రెడ్డి ప్రసంగస్తు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి కోరిన వెంటనే స్పందించి సహాయం చేసిన తను చదివిన పాఠశాలకు మూడు కంప్యూటర్ సిస్టమ్స్ ను బహుకరించిన చదలవాడ మురళీధర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ప్రసంగిస్తూ రోటరీ క్లబ్ సేవలను ప్రస్తుతించారు. పిడిజి మునిగిరీష్ ప్రసంగిస్తూ మేము ఇచ్చిన కంప్యూటర్ సిస్టమ్స్ ను జాగ్రత్తగా వాడుకోవాలని, అది అందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు ప్రసంగిస్తూ పిల్లలు అందరూ బాగా చదువుకుని ఉన్నత పౌరులు గా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జిజి నాయుడు, రోటేరియన్స్ పివి కృష్ణయ్య, రవీంద్ర రెడ్డి, జగదీష్ , మల్లు విజయ్‌కుమార్, సురేష్ రెడ్డి, హరిప్రసాద్, బలరాంరెడ్డి, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.




## సాయిరాం వసతిగృహంలో అన్నదానం



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో పట్టణంలో గమళ్ళపాలెంలో ఉన్న ఓం సాయి రాం వసతి గృహం లోని నిరాశ్రయలకు అన్నదానం నిర్వహించారు. శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ పేదలకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన వరంగా బావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేర్ టేకర్ కళ్యాణి పాల్గొన్నారు.

## వన వేణుగోపాల స్వామికి పాలాభిషేకం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి సమీపంలో వెలసి ఉన్న వనవేణు గోపాల స్వామికి పాలాభిషేకం జరిగింది. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. పాడి రైతులు తమ పాడి పశువుల నుండి పాలు తీసుకువచ్చి వన వేణుగోపాల స్వామికి పాలాభిషేకం చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. అక్కడే వెలసిన శ్రీఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు శివకుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం పంచాయతీలో వెలసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## మట్టిగానిపల్లెలో వ్యక్తి దారుణ హత్య

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** మండలంలోని మట్టిగానిపల్లెలో చెంగయ్య(57) గురయ్యాడు. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటరమణ, చెంగయ్య ఇద్దరు అన్నదమ్ములు. గత కొంతకాలంగా వీరికి భూతగాదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం అన్నదమ్ములు ఇద్దరు భూమి విషయమై వాదించుకుంటున్నప్పుడు వెంకటరమణ ఆవేశానికి లోనై కత్తితో తమ్ముడు చెంగయ్యపై దాడి చేశాడు. ఈ దాడిలో చెంగయ్య ఛాతి, తలపై తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో గంగవరం సిఐ, పెద్దపంజాణి ఎస్సై సహదేవి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.



# ప్రాణాలు కాపాడే వైద్యులపై హత్యలు..అత్యాచారాలు తగవు

### - డాక్టర్ల ర్యాలీ, ఎస్సై గోపికి వినతి

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** పవిత్రమైన వైద్య వృత్తిని నిర్వహిస్తూ కుటుంబ జీవితాన్ని సైతం పేద ప్రజలకు వైద్యం అందించడానికి కృషి చేస్తున్న ప్రాణం పోసే వైద్యులపై హత్యలు,అత్యాచారాలు తగవ ని నాయుడుపేట డాక్టర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో వైద్యులు స్పష్టంచేశారు. కోలకత్తా లోని ఆర్.జీ.కర్ ఆసుపత్రిలోనైట్ డ్యూటీ విధులు నిర్వహిస్తున్న మహిళా వైద్యురాలిపై అత్యాచారం, హత్యపై నిరసన వ్యక్తం చేస్తూ నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని వైఎస్ ఆర్ విగ్రహం నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ శనివారం నిర్వహించారు. అనంతరం ఎస్సై గోపికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి తమ ఆందోళన వ్యక్తం చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు ప్రైవేటు వైద్యులు ధర్నా చేశారు. నాయుడుపేటలోని ప్రైవేటు ఆసుపత్రులు, నర్సింగ్, హెరీంలు, క్లినిక్‌లలో సేవలు బంద్ అయ్యాయి. ఓపి సేవలతో పాటు అత్యవ సరం కాని శస్త్రచికిత్సలన్నింటి ని ప్రైవేట్ వైద్యులు నిలిపి వేసారు.ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ మహిళ వైద్యురాలపై పాశవిక సంఘటనకి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేసారు.నిరసన తెలియజేస్తున్న ఆర్.జి.కర్ వైద్య కళాశాల విద్యార్థులు,వైద్యులపై రౌడీ మూకలు దాడులు చేయడం పైనా వారు మండిపడ్డారు.సభ్య సమాజం తలదించుకునేలా ఇటువంటి దాడులు చేయడం తగదని ప్రభుత్వాలు సైతం వైద్యుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకు రావాల్సిన అవసరం ఎంతో ఉందని స్పష్టం చేసారు. కోల్ కత్తాలోని ఆర్.జీ. కర్ ఆసుపత్రిలో జరిగిన సంఘుట నలో సిబిఐ దర్యాప్తును త్వరిత గతిన పూర్తి చేసి ప్రత్యేక కోర్టు ద్వారా నేరానికి పాల్పడ్డ వారికి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే ఆసుపత్రులలో విధి నిర్వహణలో ఉన్న వైద్యులకి,వైద్య సిబ్బందికి తగిన రక్షణ కల్పించే వ్యవస్థలను ఏర్పాటు చేయాలని,ప్రత్యేక రక్ష ణ చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకు రావాలని వైద్యులు కోరారు.కోలకత్తాలో జరిగిన సంఘటనలు పునరావృత్తం కాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యులకి, వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలని కోరుతున్నారు. ఈ దుర్మార్గపు ఘటనకి పాల్పడ్డ వారెవ్వరైనా వారికి కఠినంగా శిక్షించాలన్నారు. వైద్యుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అవసరమైతే వైద్యుల ఆందోళనను ఉధృతం చేస్తామ న్నారు. ఈ కార్యక్రమం లో నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రకళ, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ బ్రహ్మయ్య, డాక్టర్లు, రామ సుబ్బయ్య, సందీప్, వెంగయ్య క్రాంతి కుమార్, శ్రీధర్ రెడ్డి, హరిప్రియ, స్రవంతి దీప్తి, బాబీ, గురు, అమర్నాథ్, వెంకట రత్నం, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## లింగ సమానత్వంతోనే సమగ్రాభివృద్ధి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్. ఇ. కోనప్రభ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ధృతి సెమినార్ హాల్‌లో విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ విభాగం మొదటి సంవత్సరం విద్యార్థును శనివారం లింగ వివక్షత పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ లింగ సమానత్వం తోనే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఆధునిక నాగరికత కారణంగా సమాజంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నప్పటికీ, మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నప్పటికీ స్త్రీ, పురుషుల మధ్య వున్న లింగ అసమానతలు మాత్రం అంతరించటం లేదని అన్నారు. తరతరాలుగా సమాజంలో పాతుకుపోయిన లింగ వివక్షత కారణంగా బాలికలు, మహిళలపై రోజు రోజుకీ హింస పెరిగిపోతూ ఉండడం బాధాకరమని అన్నారు. లింగ వివక్షతను రూపుమాపాలంటే బాల్య దశ నుండే బాల బాలికలు ఇరువురూ సమానమనే సమానత్వ పరమైన భావనను పిల్లల్లో పెంపొందింప జేయాలన్నారు. సమాజంలో నిక్షిప్తమైవున్న పితృస్వామ్య భావజాలాన్ని వ్యతిరేకించాలని, లింగ వివక్షత, దాని వల్ల కలిగే ప్రతికూల ప్రభా వాల పైన సమగ్ర అవగాహన ఏర్పరచుకొని లింగ సమానత్వ సాధన దిశగా విద్యార్థులు చైతన్యవంతం కావాలని సూచించారు. ఆనంతరం ఈ కార్యక్రమంలో విద్యార్థునులకు పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు, నివారణ, నిషేధ చట్టం - 2013 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర ప్రొఫెషనల్ అసిస్టెంట్ డాక్టర్ .ఎం. సుచరిత, విద్యార్థునులు పాల్గొన్నారు.

## గోకులాష్టమిని విజయవంతం చేద్దాం

### - మాజీ సర్పంచ్ యాదవ సంఘం నాయకులు రమణ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని భీమ గాని పల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ యాదవ్ సంఘం నాయకులు రమణ శనివారం రోజున మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కులమతాలకు అతీతంగా నిర్వహించే శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఈనెల 26న అంగరంగ వైభవంగా నిర్వహించడం కోసం ఆదివారం రోజున శ్రీకృష్ణ ఆలయంలో 10 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ సమావేశానికి నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు అలాగే స్వచ్ఛందంగా ప్రజలు కులమతాలకు అతీతంగా తరలిరావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో అన్ని విషయాలు చర్చించుకుని అందరి అభిప్రాయాలు మేరకు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తామన్నారు.

## వైద్యాధికారుల నల్ల బ్యాడ్జీలతో నిరసన

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కలకత్తా నగరంలో ఆగస్టు 9వ తేదీన ద్వితీయ సంవత్సరం గుండె జబ్బు వ్యాధికి సంబంధించి చదువుతున్న విద్యార్థినిపై సామూహికంగా అత్యాచారం చేసి ఆమె మరణాన్ని కారణమైన వారిని వెంటనే నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా కార్వేటి నగర్ మండల కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ గోపీనాథ్, డాక్టర్ శృతి, ఈ సందర్భంగా లిడాక్టర్ యూసఫ్ మాట్లాడుతూ వైద్య విద్యార్థిని మరణము పై సమగ్ర విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని చట్టాలు చేస్తున్న ప్రభుత్వాలు న్యాయం జరిగేలా చూడాలని శాంతికి చిహ్నామైన మేము ధరించే తెల్లకోటు ఎర్రగా మారుతున్నాయని, విధులలో ఉండాల్సిన మేము రోడ్లపైకి రావాల్సిన దుస్థితి ఏర్పడిందని పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అలాగే ప్రజలలో కూడా మార్పు రావాలని కోరుకోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆనందమూర్తి, శృతి, లక్ష్మీపతి దివ్య గంగాభవాని వైద్యసిబ్బంది ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## తెలుగుదేశం సీనియర్ నేత రాంబాబుకు శుభాకాంక్షలు



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాంబాబు విదేశీ పర్యటనను దిగ్విజయంగా ముగించుకుని స్వదేశానికి వచ్చిన శుభ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు రాంబాబుకి స్వదేశీ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## రుయా హాస్పిటల్ వద్ద అన్నదానం



**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే శ్రీనివాసులు కుమారుడు మదన్ పుట్టినరోజు సందర్భంగా శనివారం తిరుపతి రోయా హాస్పిటల్ వద్ద తిరుపతి పట్టణ జనసేన నాయకులు చెరుకుల నీలాద్రి ఆధ్వర్యంలో 500 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్కట్ కృష్ణ ప్రసాద్, ఆముదల తులసి, ప్రభాకర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## సుదర్శన్ ఆచారి మృతి బాధాకరం

**- టీడీపీ నేత బడి సుధా యాదవ్**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అనుప్పల్లకి చెందిన ఆంధ్రజ్యోతి విలేఖరి లీలా కృష్ణ తండ్రి సుదర్శన్ ఆచారి మృతి బాధాకరమని టీడీపీ నేత బడి సుధా యాదవ్ అన్నారు. అనారోగ్యంతో స్విమ్స్ ఆసుపత్రితో చికిత్స పొందుతూ శుక్రవారం సుదర్శన్ ఆచారి తుదిశ్వాస విడిచారు. శనివారం నిర్వహించిన అంత్యక్రియల్లో టీడీపీ నేత బడి సుధా యాదవ్ పాల్గొన్నారు. ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు రూ.10 వేలు రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా ఆ కుంటుంబానికి అండగా ఉంటానని బడి సుధా యాదవ్ పేర్కొన్నారు.

## సిఐగా నరసింహారాజు బాధ్యతలు స్వీకరణ



**పలమనేరు, మేజర్ న్యూస్:** శనివారం ఉదయం పలమనేరు సిఐగా నరసింహ రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఆదోని నుండి బదిలీపై పలమనేరుకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న అర్బన్ సిఐ చంద్రశేఖర్ వి ఆర్ కుబదిలీ చేశారు. ఈ సందర్భంగా సిఐ నరసింహారాజు మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. స్టేషన్‌లో ఉన్న పోలీసులు పూల బొకే అందించి ఆహ్వానించారు.

## కాణిపాకం గణనాధుని హుండీ ఆదాయం లెక్కింపు



**ఐరాల, మేజర్ న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి హుండీ కానుకలను స్వామివారి ఆస్థాన మండపంలో శనివారం ఉదయం లెక్కించగా 1,44,80,588 రూపాయలు ఆదాయం వచ్చినట్లుఆలయ ఈవో కె.వాణీ తెలిపారు. అందులో బంగారు 17, గ్రాములు, వెండి, 8 10 గ్రాములు, గో సంరక్షణ హుండీ ద్వారా 16,741,రూపాయలు, నిత్య అన్నదాన పథకం ద్వారా 32,097 వేల రూపాయలు, యు ఎస్ ఏ 645, డాలర్లు, యు ఎ ఇ 95,ధీరామ్స్, మలేషియా 1,రింగ్ట్ , సింగపూర్ 10 దాలర్స్, ఈయూరో20,ఈ యూరో,యు ఎ ఈ 95 దిరామ్స్,ఇంగ్లాండ్ 5 పౌండ్స్, ఆస్టేలియ ,50 డాలర్స్ వంటి ఆదాయం23 రోజులకు వచ్చినట్లు వారు వివరించారు. ఈహుండీ లెక్కింపు కార్యక్రమంలో ఎఈఓ లు రవీంద్ర బాబు,విద్యాసాగర్ రెడ్డి, ఎస్వీ కృష్ణా రెడ్డి, ధనంజయ,సూపర్ డెంట్లు,కోదండపాణి, శ్రీధర్ బాబు, బాలరంగ స్వామి మల్లికార్జున, హుండీ ఇన్ స్పెక్టర్, సుబ్రమణ్యం నాయుడు, సేవకులు, ఆలయ సిబ్బంది తోపాటు కాణిపాకం యూనియన్ బ్యాంక్ శాఖ అధికార్లు పాల్గొన్నారని ఆలయ ఈవో కె.వాణీ పేర్కొన్నారు.

## ఎస్సై రామ్మోహన్‌కు ఘన సన్మానం



**గుడిపాల మేజర్‌న్యూస్:** మండల ఎస్‌ఐ రామ్మోహన్ ఉత్తమ ఎస్‌ఐ అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నరహరిపేట కంద విలాస్ యాజమాన్యం ఎస్సైను పుష్పగుచుమిచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దిలీప్ కుమార్ మాట్లాడుతూ గుడిపాల ఎస్‌ఐ రామ్మోహన్‌కు ఉత్తమ గడ్డ రావడం చాలా సంతోషకంగా ఉందని మరిన్ని అవార్డులు అందు కోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దిలీప్‌కుమార్, ప్రేమకుమార్, వినాయకం పాల్గొన్నారు.

## పొయ్య ఎస్టీ కాలనీలో డొక్కా సీతమ్మ అన్నదానం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి వినుత కోటా తొట్టంబేడు మండలం పొయ్య ఎస్టీ కాలనీలో గ్రామస్థుల కొరకు జనసైనికుడు గంధం శ్రీనివాస్ ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని 300 మంది పేదలకు అన్నదానం నిర్వహించారు. ముందుగా పొయ్యమ్మ గ్రామ దేవతకి వినుత పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతాం




**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు ప్రాంతీయ వైద్యశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు పెండింగ్లో ఉన్న 5 నెలల జీతాన్ని వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు గిరిధర్ గుప్తా ఓబుల్ రాజు డిమాండ్ చేశారు. వారి ఇరువురు మాట్లాడుతూ....పారిశుద్ధ కార్మికులతో కలిసి శుక్రవారం ఆసుపత్రి ఆర్ ఎం ఓ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు.ఆస్పత్రుల పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు చాలీ చాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారని అటువంటి వారికి నెల నెల జీతం ఇవ్వకుండా వేధించడం సరికాదన్నారు. అలాగే ప్రభుత్వం మారినప్పుడు నుండి కార్మికులపై రాజకీయ వేధింపులు ఎక్కువయ్యాయని వాటిని అరికట్టాలని కోరారు. అలాగే యూనిఫారాలు చెప్పులు, గ్లౌజులు అందించాల్సి ఉన్న పట్టించుకోవడంలేదని వాపోయారు. 100పడకల ఆసుపత్రి ప్రారంభమైన సందర్భంలో అందుకు సరిపడా సిబ్బందిని కార్మికులను నియమించక పోగా ఆదనపు భారాన్ని ఉన్న కార్మికులపైకి నెట్టడం సరికాదన్నారు. వెంటనే అందుకు సరిపడా కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు లోకేష్, విజయమ్మ, బుజ్జమ్మ, ఈశ్వరమ్మ, నాగమ్మ, వేణుగోపాలు, రామకృష్ణ, నారాయణమ్మ, లలిత, దేవరాజులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ నందు నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ప్రాంతీయ వైద్యశాలలో హాస్పిటల్లో నూతన కమిటీ అధ్యక్షుడిగా దేవేంద్ర సెక్రటరీగా లోకేష్, వైస్ ప్రెసిడెంట్‌గా నారాయణమ్మ, కోశాధికారిగా బుజ్జమ్మ, లలిత, జాయింట్ సెక్రటరీగా, వైస్ ప్రెసిడెంట్‌గా కే విజయమ్మ ఎన్ విజయమ్మ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యుల నిరసన

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో వైద్యులు వైద్య సిబ్బంది నిరసన ధర్నా నిర్వహించారు. కలకత్తాలో వైద్యురాలిపై అత్యాచార హత్య ఘటనను నిరసిస్తూ ఓపి సేవలను బహిష్కరించారు. నిరసన ధర్నా నిర్వహించి, వైద్యులకు రక్షణ కల్పించాలి బాధితులకు న్యాయం చేయాలని ఆందోళన చేశారు. కలకత్తా లాంటి ఘటనలు పునరావతం కాకుండా వైద్యులపై దాడులు అత్యాచార ఘటనలను నియంత్రించే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని వైద్యులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా వైద్యులు




కలకత్తా ఘటనను నిరసిస్తూ చేపట్టిన ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ లో వైద్యులు నిరసన ధర్నా చేపట్టారు. శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో వైద్యులు వైద్య సిబ్బంది ఓపి సేవలను బహిష్కరించి ఆందోళన చేపట్టారు. వుయ్ వాంట్ జస్టిస్, వైద్యులకు రక్షణ కల్పించాలి, బాధ్యతరాలకి న్యాయం చేయాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఏరియా హాస్పిటల్ ఆవరణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. వైద్యులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి మృతిచెందిన వైద్యురాలికి ఆత్మశాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఏరియా హాస్పిటల్ డాక్టర్ విజయలక్ష్మి, మణి లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిరసనలో భాగంగా ధర్నా చేశామని, ఓపి వైద్య సేవలు బహిష్కరించామన్నారు. కలకత్తా లాంటి ఘటనలు పునరావతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో వైద్యులకు రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సతీష్, చక్రపాణి, మానస, ముని శ్రావణి, జయ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్కిల్ హబ్‌లో నైపుణ్య అభివృద్ధి కోర్సులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** డాక్టర్ వై.సీ జెన్స్ యెన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కుప్పంలో నెలకొల్ప బడిన' స్కిల్ హబ్ 'కేంద్రంలో ఆగస్టు 25వ తేదీ నుండి వివిధ నైపుణ్య అభివృద్ధి కోర్సులు ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. జగన్నాధ రావు ఒక ప్రకటనలో తెలిపారు. మూడు నెలల వ్యవధి గల డేటా ఎంట్రీ ఆపరేటర్, వెబ్ డెవలప్మెంట్, ట్రైనీ బ్యూటీషియన్ కోర్సులను ఈనెల 25వ తేదీ నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయసు కలిగి ఇంటర్మీడియట్ పాస్ లేదా ఫెయిల్ అయిన వారందరూ ఈ కోర్సులో చేరుటకు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఆగస్టు 20వ తేదీ నుండి 25వ తేదీ లోపల తమ పేర్లను నమోదు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజుగాని, కోర్సుల ఫీజుగాని లేదని పూర్తిగా ఉచితంగా ఈ కోర్సుల్లో శిక్షణ ఇస్తారన్నారు. ఈ కోర్సుల్లో చేరుటకు ఆసక్తి గలవారు తమ ఆధార్ కార్డు జిరాక్స్, ఒక కలర్ పాస్ ఫొటో తీసుకొని స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ జి.రాజారెడ్డి,



మొబైల్: 9052507933ని కళాశాలలో సంప్రదించి తమ పేర్లను ఈ నెల 20 నుండి 25వ తేదీలోపల నమోదు చేసుకోవాలని తెలిపారు. మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఆయా విభాగాలలో ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించబడతాయని ప్రకటించారు. కనుక ఆసక్తి కలిగి అర్హత కలిగిన వారందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ప్రమాదవశాత్తు జనరేటర్‌లో చిక్కుకుని బాలిక మృతి

**వాకాడు, మేజర్‌న్యూస్:** సుదూర ప్రాంతాల నుంచి తమ పొట్టకూటి కోసం దాదాపు 150 కిలో మీటర్లు దూరం నుంచి వచ్చిన బృందంలోని ఓ బాలిక ప్రమాదానికి గురై అకాల మరణం పొందింది. తిరిగి రాని లోకాలకు వెళ్ళిన ఆ బాలిక ఆ తల్లిదండ్రులకు తీరని సోకాన్ని మిగిల్చిన ఘటన ప్రతి ఒక్కరి హృదయాలను కలిసి వేస్తుంది. వాకాడు గ్రామంలో జరుగుతున్న మహాలక్ష్మి అమ్మవారి జాతరలో చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం మత్రిమాకుల కండ్రిగ చెందిన 6వ తరగతి విద్యార్థిని బండి నవ్యశ్రీ(11) శనివారం తెల్లవారు జామున ప్రమాధవశాత్తు' తన జడ జనరేటర్లో చిక్కుకుని మృతి చెందింది. స్థానికుల వివరాల మేరకు చిత్తూరు జిల్లా నుంచి రెండు ప్రాంతాలకు చెందిన కోలాట కళాకారుల బృందాలు దాదాపు 20 మందికి పైగా వాకాడులోని ఓ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అందులో ఒకే బంధువర్గానికి చెందిన ఐదుగురు



కళాకారులలో నవ్యశ్రీ ఉంది. నవ్యశ్రీ తన తల్లి చిట్టెమ్మతోపాటు తమ కుటుంబ సభ్యులతో కలసి రాత్రంతా ఎంతో ఉత్సాహంగా కోలాటం ప్రదర్శించింది. మరో అర గంటలో కార్యక్రమం ముగిసి పోతుందన్న ఆనందంలో నవ్యశ్రీ మృతి తీరని విషాదం నింపింది. తెల్లవారు జామున అలసటకు గురైన నవ్యశ్రీ'కాస్త సేదతీరేందుకు ఊరేగింపు వాహనం వెనకాల కూర్చునే ప్రయత్నం చేసింది. అక్కడే ఉన్న పెదనాన్న పక్కన కూర్చునే సమయంలో ప్రమాదవశాత్తు నవ్యశ్రీ వెంట్రుకల జుట్టు జనరేటర్లో పడడంతో జడ అందులో చుట్టుకుని నవ్యశ్రీ అక్కడక్కడే. మృతి చెందింది. తమ కళను నమ్ముకుని పొట్ట చేతపట్టుకుని వచ్చిన తోటి కళాకారులు కన్నీరు' మున్నీరు అయ్యారు. తల్లి చిట్టెమ్మ పిర్యాదు మేరకు వాకాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వాకాడు యస్‌ఐ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

# దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

### పర్యవేక్షించిన కమిషనర్ డా. జె అరుణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** దోమల వృద్ధిని నియంత్రించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, నీటి కుంటల్లో దోమ లార్వాలను నాశనం చేయడానికి డ్రోన్లతో మందును పిచికారి చేస్తున్నట్లు కమిషనర్ డా.జె.అరుణ చెప్పారు. డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఆదేశాల మేరకు దోమల వృద్ధిని నియంత్రించడానికి డ్రోన్లను ఉపయోగిస్తున్నట్లు వివరించారు. శనివారం ఉదయం నగరంలోని బాలాజీ కాలనీ, ఓబనపల్లి ప్రాంతాల్లో నీటి కుంటలు, నీటి నిల్వ ప్రాంతాల్లో డ్రోన్ల సాయంతో వెక్టోబాక్ బయోలాజికల్ ఇన్సెక్టిసైడ్ మందును పిచికారి చేశారు. మనుషులు వెళ్లలేని నీటి కుంటలు, నిల్వ నీటి ప్రాంతాల్లో డ్రోన్ల సాయంతో మందును పిచికారి చేశారు. నిల్వనీటిలోని దోమ లార్వాలను నాశనం చేయడం ద్వారా దోమల వృద్ధిని గణనీయంగా తగ్గించవచ్చు. అధికారులు గుర్తించిన దోమల వృద్ధి ఎక్కువగా ఉన్న 8 బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో డ్రోన్ల సాయంతో దోమ లార్వాల నియంత్రణకు మందులను పిచికారి చేస్తున్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ ప్రక్రియను కొనసాగించ నున్నట్లు కమీషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా.అనిల్ కుమార్‌నాయక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిన్నయ్య, మలేరియా అసిస్టెంట్ మురళి, పాల్గొన్నారు.



## కోరం లేక యాకశిరి స్కూల్ కమిటీ ఎన్నిక మళ్లీ వాయిదా

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని యాకసిరి ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ ఎన్నిక మళ్లీ వాయిదా పడింది. 3,6 తరగతులకు కోరంలేక వాయిదా వేసినట్లు ఎంఈఓ-2 కేవీ ప్రసాద్ తెలిపారు. ఈనెల 8న నిర్వహించిన స్కూల్ కమిటీ ఎన్నికల్లో కోరం లేక వాయిదా పడ్డ ఎన్నిక మళ్లీ వాయిదా పడింది.ఎంఈఓ కెవి ప్రసాద్ అందించిన సమాచారం మేరకు గత వారంలో వాయిదా పడ్డ 3, 4, 5, 6, 9తరగతుల ఎన్నికకు శనివారం మళ్లీ ఎన్నికలు నిర్వహించగా 4, 5, 9తరగతులకు కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని 3, 6 తరగతులకు కోరం లేకపోవడంతో మళ్లీ ఎన్నికను వాయిదా వేసినట్లు తెలిపారు. మళ్లీ ఎన్నిక ఎప్పుడనేది ప్రకటిస్తామన్నారు. కాగా ఎంఈఓ, స్థానిక ప్రధానోపాధ్యాయులు ఓ వర్గానికి కొమ్ముకాశారని స్థానిక తెలుగుదేశం నాయకులు ఆరోపించగా, అధికారాన్ని అడ్డుపెట్టి బలం లేని చోట బరితెగింపుకు పాల్పడుతున్నారని మరో వర్గం ఆరోపించింది.ఏదేమైనా స్కూల్ కమిటీ ఎన్నిక స్థానికంగా రాజకీయ బలాబలాలకు వేదికయింది. చైర్మన్ పదవిని ఎవరు దక్కించుకుంటారో వేచి చూడాల్సి ఉంది.




## టీడీపీ జిల్లా నూతన భవన నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థిక సాయం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన భవన నిర్మాణం కొరకు బంగారుపాళ్యం టీడీపి మండల అధ్యక్షులు ఎన్.పి.జయప్రకాష్‌నాయుడు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం చేశారు. శనివారం నగరంలోని స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బంగారుపాళ్యం మండల టీడీపి అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, చిత్తూరు మాజీ ఎమ్మెల్సీ బి.ఎన్.రాజసింహులు చేతుల మీదుగా చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సి.ఆర్.రాజన్‌కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు బాలాజీనాయుడు, చిత్తూరు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, బంగారు పాలెం క్లస్టర్ ఇంచార్జ్ ధరణిచౌదరి, పారిశ్రామికవేత్త మోహన్ నాయుడు, జిల్లా వాణిజ్య విభాగ కార్యదర్శి గోపాల్, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు విజయ్ కుమార్, జయచంద్రనాయుడు, గోపాల్, యువరాజ్, ప్రవీణ్ నాయుడు, చిన్న, ధరణి ప్రకాష్, కుమార్ యాదవ్, సుబ్బు యాదవ్ పాల్గొన్నారు.



# తిరుమలలో భక్తులకు రక్షణ కల్పించాలి

### ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి డిమాండ్

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుమలలో భక్తులకు రక్షణ కల్పించాలని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి శనివారం డిమాండ్ చేశారు. తిరుమలలో వేలాది మంది భక్తులు చూస్తుండగానే హ్యాకర్లు నడిరోడ్డుపై రక్త గాయాలయ్యాలే కొట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కొండపైన దుకాణం నిర్వహించే ఓ దుకాణ దారుడు భక్తుడిని గాయపరచిన సంఘటన మరువకముందే ఇలాంటి మరో సంఘటన పునరావృతం కావడం కచ్చితంగా నిఘా అధికారుల వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రపంచంలోని నలుమూలల నుంచి నిత్యం భక్తులు వస్తుంటారని ఆయన గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో నిఘా కొరవడిందని తిరుమల కొండపై అనధికార హ్యాకర్లు ఎక్కువయ్యారని తిరుమలలో ప్రక్షాళన చేపడుతామన్న కూటమి ప్రభుత్వం మాటలకే పరిమితమైనదని ఏద్దేవా చేశారు. అందరూ చూస్తుండగానే హ్యాకర్లు కొట్టుకోవడం లాంటి పరిణామాలు భక్తుల్ని భయపెడుతున్నాయని ఆయన అన్నారు.



గతంలో ఎప్పుడూ ఇలాంటి ఆందోళనకర పరిస్థితులు లేవని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా టీటీడీ ఉన్నతాధికారులు తిరుమలలో భక్తులకు రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# భూపతేశ్వర స్వామి కొండపై అపచారం..?

### గుట్టుచప్పుడు కాకుండా రహస్యంగా పాత శివలింగం పునఃప్రతిష్ట

### భయాందోళనలు, విమర్శలు చేస్తున్న స్థానికులు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** నాటి ఏకచక్రాధిపురమే నేటి యాకసిరి భూపతేశ్వరస్వామి తిప్పగా ప్రసిద్ధికెక్కి, వెలుగొందుతోన్న ఆలయంలో అపచారం చోటుచేసుకుంది. చిట్టమూరు మండలం యాకసిరి తిప్పపై నిర్జీవం చేసిన పాతశివలింగం మళ్లీ దర్శనం ఇవ్వడం విమర్శలకు తావిస్తుండగా, స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆలయంలో పూజలందుకుంటున్న శివలింగం ఆయుష్షు కోల్పోయిందని సిద్ధాంతులు ఇచ్చిన సలహాతో స్థానికులందరూ ఒక్కటై, కమిటీగా ఏర్పడి నూతన శివలింగ ప్రతిష్టకు శ్రీకారం చుట్టి, భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నూతన ఆలయ గోపుర నిర్మాణం, విగ్రహ పునః ప్రతిష్ట చేపట్టి, నిత్యం ధూప, దీప, నైవేద్యాలను కొనసాగించారు. నూతన శివలింగ పునః ప్రతిష్టతో నిత్యం పూజలందుకుంటున్న శివలింగం అడుగు బాగాన నిర్జీవం చేసిన పాత శివలింగాన్ని గుట్టచప్పుడు కాకుండా రహస్యంగా వెలికి తీసి ప్రతిష్టించి, పూజలు నిర్వహించడంపై స్థానికులు అభ్యంతరం, విమర్శలు చేసి, భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. నిర్జీవం చేసిన విగ్రహాన్ని స్థానికులతో సంప్రదించకుండా, సమాచారం లేకుండా ప్రతిష్టించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. నూతన శివలింగం ప్రతిష్ట సమయంలో అడుగు బాగాన విలువైన బంగారు, పంచలోహాలు, వెండి నాణ్యాలు, వస్తు సామగ్రి అపహరణకు గురైయ్యిందేమోనని అనుమానం వ్యక్తం చేశారు. నిత్యం పూజలందుకునే నూతన శివలింగం ముందు భాగంలో నిర్జీవమైన పాత శివలింగాన్ని ఎటువంటి ప్రాణ ప్రతిష్ట చేయకుండానే ప్రతిష్ట చేసి పూజలు జరపడం ఈ ప్రాంతానికి, ప్రజలకు ఇబ్బందులు జరిగే అవకాశం ఉందని భయాందోళనలు వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజానీకానికి, ఇక్కడికి విచ్చేసే భక్తులకు విపరీత, విపత్కర పరిస్థితులు ఎదురైతే బాధ్యత వహించాలన్నారు. ఏదేమైనా ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు జరిపి, స్థానికుల్లో నెలకున్న భయాందోళనలు, అనుమానాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని మేజర్‌న్యూస్‌కు పలువురు తెలిపారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

విలేఖరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో
తిరుమలలో పనిచేయుటకు
ఉత్సాహవంతులైన యువకులు కావలెను.
తిరుమల ఆర్‌సీ ఇన్‌చార్జ్,
తిరుమల విలేఖరి
ఫొటో గ్రాఫర్

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## ఘనంగా ఆరణి మదన్ జన్మదిన వేడుకలు

తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్: జనశ్రేనులు, బంధుమిత్రులు, కూటమి నేతలతో కలసి ఆరణి మదన్ మోహన్ పుట్టినరోజు సంబరాలు జరుపుకున్నారు. జనసేన పార్టీ తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తనయుడు జనసేన యువ నేత మదన్ మోహన్ జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుపతిలో శనివారం ఆ పార్టీ నేతలు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా వారి పేరిట కొందరు నేతలు ప్రత్యేక పూజలు, పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎన్జీవో కాలనీ లోని వారి నివాసం నందు.. జనసేన, టీడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులతో కలిసి ఆరణి మదన్ మోహన్ బర్తడే కేకును కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుటమి ముఖ్య నేతలు, పలువురు వ్యాపారవేత్తలు మరియు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మదన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రావులపాడులో జాతర మహోత్సవం



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని రావులపాడు గ్రామపంచాయతీలో పోతురాజు స్వామి వారి జాతర మహోత్సవ కార్యక్రమం గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా స్వామివారికి మూడు రోజులపాటు పూజా కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.జాతర మహోత్సవంలో భాగంగా రెండో రోజు స్వామివారిని ఊరేగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చివరి రోజులో భాగంగా నేడు స్వామి వారిని ప్రత్యేక అలంకరణ చేసి పూజా కార్యక్రమం నిర్వహించి గ్రామస్తులు పొంగళ్ళు పెట్టి తమ మ్రొక్కులు చెల్లించుకుంటారని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కేవీ నాయుడు, మోహన్ నాయుడు,పెళ్లకూరు రవి,దుర్గి రమేష్ నాయుడు, గెంజి గణయ్య, అంజూరు భాష్కర్, నర్రావుల రామచంద్రయ్య మతమ్మ మానస తదితరులు పాల్గొన్నారు.

## కలకత్తాలో వైద్యరాలును హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** కలకత్తాలో వైద్యురాలిపై అత్యాచార హత్య ఘటనను నిరసిస్తూ శ్రీకాళహస్తిలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించాలని, స్రీలు అర్ధరాత్రిలో సైతం స్వేచ్ఛగా తిరిగే రోజులు రావాలని, అత్యాచార ఘటనకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శ్రీ కాళహస్తి పాత బస్టాండ్ వద్ద ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆధ్వర్యంలో కలకత్తాలో వైద్యురాలపై అత్యాచార హత్య ఘటనలు నిరసిస్తూ నిరసన ధర్నా చేపట్టారు. స్థానిక విద్యా సంస్థల విద్యార్థులతో కలిసి ఏఐఎస్ఎఫ్ నాయకులు నిరసన ధర్నా చేపట్టారు. డాక్టర్లకు రక్షణ కల్పించాలి, మహిళలకు భద్రత కల్పించాలి, అత్యాచార ఘటనలో పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపక, విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ దేశంలో అత్యాచార హత్య ఘటనలకు పాల్పల్పుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఇలాంటి ఘటనపై ఒకే చట్టం కింద శిక్షించే విధంగా చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు అర్ధరాత్రిలో తిరిగే స్వాతంత్రం కాదు పట్టపగలు తిరిగే స్వతంత్రం కూడా లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రవీణ్ కుమార్, చందు, లీలా ప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కబ్జాలపై విచారణ పండి

**- బిజెపి నేత కోల ఆనంద్**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ పరిపాలనలో వేలాది ఎకరాల భూదందాలు పై సమగ్రమైన విచారణ జరపాలని శ్రీకాళహస్తి బిజెపి నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు తిరుపతి ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. వారి అనుచరులు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం 1977 చట్టాన్ని ఫ్రీ హెూల్డ్ చేయడం వలన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వేల ఎకరాలు భూదందాలు చేశారు. శ్రీకాళహస్తి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరిగిన వైసీపీ భూ బక్కాసురుల దందాపై ఈడి. సీబీఐ విచారణ చేయాలని కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైసీపీ భూ దందాలు వలన భావితరాల అభివృద్ధికి, ప్రభుత్వ ఆఫీసులకు కేటాయించిన భూములు. చెరువులు. గుంటలు. రోడ్డు పోరంబోకు. కాలవ పురంబోకు భూములు ఇచ్చిన కబ్జా చేసి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు సామంచి శ్రీనివాసులు, కోలా ఆనంద్ మాట్లాడుతూ గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం వారు అంటే జగన్మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలుతో 1977 భూ చట్టాన్ని మార్చి ఫ్రీ హెూల్డ్ చేయడం వలన వారి ఎమ్మెల్యేలు, మంత్రులు అసైన్, డి కే టి., చుక్కలు, చెరువులు, గుంటలు వాటి సర్వే నెంబర్లను ఫ్రీ హెూల్డ్ లోకి మార్చి, వేలాది ఎకరాలు స్వాహా చేసుకున్నారు. జగన్ రెడ్డి పేద ప్రజల భూములు లాక్కోవాలనే దుర్దేశ్యంతో అనాలోచితంగా భూములు రీసర్వే పేరుతో ఫ్రీ హెూల్డ్ చట్టాన్ని రూపొందించింది. 20 సంవత్సరాలు కంటే ముందు అసైన్ చేసిన భూములపై లబ్దిదారులకు పూర్తి హక్కు కల్పిస్తున్నాం అనే చట్టం వెనుక ఉద్దేశ్యం ఏమిటి. పేదలకు మేలు చేయడమా. లేక కొందరు వైసీపీ నాయకులు అప్పటికే గుర్తించిన పేద, బడుగు బలహీనర్గాలకు జీవనాధారం కోసం ప్రభుత్వం ఇచ్చిన భూములను హరిజన, గిరిజన, అణగారిన వర్గాలు వారి భూములు వారి బెదిరించి? లేక ఆన్లైన్లో తమ అనుచర్ల పెర్లుతో మార్పులు చేసుకొని లాక్కోవడం జరిగింది. అధికార్లను అర్ధబలం, అంగ బలంతో వేలాది ప్రభుత్వ భూములను తమకు దక్కించుకొని కోట్ల రూపాయలను అక్రమార్జన చేసుకున్న గత ప్రభుత్వ వైసీపీ నాయకులు. పేదల పక్షాన ఉన్న ప్రభుత్వ అసైన్ భూములు, చుక్కలు భూములను ఫ్రీ హెూల్డ్ అంటే కొనుగోలుకు చట్టబద్ధత చేసుకొని, వైసిపి పెద్దలు సొంతం చేసుకోవడమే ఈ ఫ్రీ హెూల్డ్ చట్టాన్ని రూపొందించింది. వీటి అంతటికీ కారణం జగన్ రెడ్డి టీం వారు రాష్ట్రంలో పేద, బడుగువర్గాల ప్రజలు జీవనాధారం ఉన్న ప్రభుత్వ భూములను లాక్కోవడం లక్ష్యంగా వేలాధి ఎకరాలు వైసీపీ పెద్దలు చేసుకున్న దానిలో భాగమే శ్రీకాళహస్తి అసెంబ్లీ మాజీ ఎమ్మెల్యే. బందువులు, మిత్రబృందం వారు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వేలాది ఎకరాలు భూదందాలు జరిగాయి. శ్రీకాళహస్తి పట్టణంలో రాజీవ్ నగర్ లో వేలాది ఇళ్ల పట్టాలు మాజీ ఎమ్మెల్యే అనుచరులు కబ్జా చేసి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకున్నారు. ఊరందూరులో గత ప్రభుత్వం ఇళ్ల పట్టాలు పంపిణీ లో వందలాది ఎకరాలు పేదల భూములు తమ అనుచరులు పేర్లతో ఆన్లైన్ చేసుకొని స్వాహా జరిగాయి. అక్కుర్తి, కమ్మకొత్తూరు పంచాయతీలకు చెందిన వందలాది చుక్కలు, అసైన్ భూములను ఫ్రీ హెూల్డ్ చేసుకొని, స్వాహా చేసుకున్నారు. వికృతమాల, గురవరాజు పల్లి, కరకంబాడి, వెంకటాపురం, అన్నస్వామి పల్లి మొదలైన పంచాయతీలలో అనేక ఎకరాలు ఫ్రీ హెూల్డ్ పేరుతో కోట్ల రూపాయలు దోచుకోవడం జరిగింది. వీటన్నిటికి కారణం జగన్ మోహన్ రెడ్డి మాత్రమే కొంతమంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ముఖ్య సలహాదారులు ప్రభుత్వ భూములను లాక్కోవడం కోసం రెవెన్యూ అధికారులను, సబ్ రిజిస్ట్రార్ అధికార్లకు అర్ధ,అంగ,అధికార బలం ఉపయోగించి పేదల భూములు డీపరాదీనం చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ అసైన్ మెంట్ భూముల చట్టం - 1977కు చెందిన చట్టాన్ని సవరణ చేశాక ప్రభుత్వ భూములు ప్రభుత్వ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు దోపిడీ చేసుకొన్నారు. వీటన్నిటిపై సీబీఐ ఈడి. విచారణ చేపట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాము. దీనిపై సమగ్ర విచారణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి , డిల్లీ బీజేపీ పెద్దల దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ సెక్రటరీ, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాసులు, డాక్టర్ శ్రీ హరి రావు, జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, సోషల్ మీడియా కలవకోలు నవీన్ రాయల్ పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ ద్రౌపతి సమేత పాండవులకు ఇంటింట పూజలు



**రామచంద్రపురం, మేజర్న్యూస్:** మండలంలోని యన్ ఆర్ కమ్మ పల్లిలో నిర్వహిస్తున్న 58 వ మహాభారత ఉత్సవాలలో శనివారం శ్రీకృష్ణ, ద్రౌపతి సమేత పాండవుల ఉత్సవమూర్తులకు చిట్టతూరు గ్రామంలో ఊరేగింపు నిర్వహించి, ఇంటింట పూజలు చేశారు. పలువురు భక్తులు ద్రౌపది మాతకు ఒడిబాల కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. వేకువ జామున ప్రధాన అర్చకులు హరి ఆచారి బృందం గనాచార్యులు బటాచార్యులతో కలిసి కుంభల మేళాల మధ్య నూతి నుంచి శుద్ధ జలమును సేకరించి అమ్మవారికి సమర్పించి నిత్య పూజలు నిర్వహించారు. అర్చకులు అరవింద ఆచారి, బ్రహ్మశ్రీ దివంగత వెంకటరత్నమాచారి శిష్య బృందం అమ్మవారికి పంచాయ తీలతో అభిషేకం నిర్వహించి పట్టుపితంబరాలను కట్టబెట్టి, నానావిధ పరిమళ పుష్పాలతో అలంకరింపజేసి,గెరిగను తోడుగా చిట్టత్తరీరు గ్రామానికి ఊరేగింపుగా పంపారు. సీతాలక్ష్మి భాగవతారిణి కురుపాండవుల విద్యాభ్యాసం, బాల్యం నుంచి కురుపాండవుల మధ్య ఏర్పడిన ద్వేషం వంటి ఘట్టాలను చక్కగా ఆలపించారు.రాత్రి శ్రీ వెంకటేశ్వర మత్స్య కళామండలి కిరణ్ కుమార్, అశోక్ ల బృందంచే పాండవులను సంహరించటానికి నిర్మించిన లక్క ఇల్లు దహనం,మారువేషంలో పాండవులు తప్పించుకోవడం,అరణ్యంలో హిఢింబాసురుడనే రాక్షుడుని ముష్ఠి యుద్ధంలో సంహరించి, అతని చెల్లటలైన హిడింబిని వివాహమాడటం వంటి అంశాలను పౌరాణిక నాటక రూపంలో ప్రదర్శించారు.మూడు పూటలా గొల్లపల్లి గ్రామానికి చెందిన దివంగత చిత్తూరు కన్నయ్య మందడి సతీమణి సి నాగభూషణ్ అమ్మ కుమారుడు కరుణాకర్, మౌనికల కుటుంబం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త రమేష్ బాబు, రవికుమార్, గ్రామ పెద్దలు భక్తులకు చక్కటి ఏర్పాట్లను చేశారు.గ్రామ యువత ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పెద్దల సహకారంతో చర్యలు చేపట్టారు. కంకణదారులైన సేవకులు ఆలయంలో ఆధ్యాత్మిక సేవలు అందించారు.



## ధుర్యోడనిలో పగ పెంచిన రాజసూయ యాగం

– వీనులవిందుగా అనసూయ హరికథ గానం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని సి రామాపురంలో నిర్వహిస్తున్న మహాభారత ఉత్సవాలలో శనివారం మధ్యాహ్నం అనసూయ భాగవతారణి రాజసూయ యాగం హరికథా గానం వీనుల విందుగా ఆలాపించారు. వేకువ జామున అర్చకులు మార్కండయ్య అమ్మవారిని పంబల మేళాలతో నిద్ర మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం కురుక్షేత్ర యుద్ధంకు నాంది పలికిన రాజసూయ యాగం హరికథ చక్కటి పాటలు,పద్యాలతో సాగింది. కురుపాండవుల మద్య ఏవిధంగా పగ పెరిగింది చక్కగా కథలో వివరింపబడింది. రాత్రి శీ వెంకటేశ్వర కళా నాట్య మండలి వారిచే హిడింభాసుర వధ, హిడింబితో భీమసేనుడి వివాహం వారణావతం నాటక రూపంలో ప్రేక్షకులకు కళ్లకు కట్టినట్లు ప్రదర్శింపబడింది.నాగూర్ కాలనీకి చెందిన సుబ్బయ్య కుటుంబీకులచే అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామస్తులు భక్తులకు ఎలాంటి లోటు రాకుండా చర్చలు చేపట్టారు.

## కలకత్తా ఘటనపై నిరసన



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** బంగారుపాలెంలో ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కే శిరీష ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆదేశానుసారం శనివారం కోల్కత్తా ఘటనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె శిరీష మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్కతాలోని ఆర్ జి ఆర్ మెడికల్ కాలేజీలో వైద్య సేవలు అందిస్తున్న డ్యూటీలో ఉన్న ట్రైనీ డాక్టర్ ను అత్యాచారం చేసి హతమార్చిన ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని సత్వర న్యాయం జరగాలని నిందితులపై తీసుకునే చర్చలు వైద్యులపై వైద్య సిబ్బందిపై దాడులకు పాల్పడితే వారికి వెన్నులో వణుకు వచ్చేలా ఉండాలని ఆ విధమైనటువంటి కఠిన శిక్షలు అమలు చేయాలని ఆమె కోరారు. బాధితురాలికి సత్వర న్యాయం చేయాలని ప్రభుత్వానికి డాక్టర్స్ యూనియన్ తరపున ఆమె తెలిపారు. బాధితురాలికి బాసటగా ప్రభుత్వ ఆసుపత్రి నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.ప్లకార్డులను ప్రదర్శించారు.నాలుగు రోడ్ల కూడలి వద్ద రోడ్డుపై పైఠాయించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి స్వరూప్, డాక్టర్ విజయ కుమారి, డాక్టర్ షాలిని, డాక్టర్ అఖిల్, వైద్య సిబ్బంది సుమతి, నిజాముద్దీన్, బాబు, జయచంద్ర, పుష్పలత, వంశీ, కవిత, భువన తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రానున్న తెలుగు భాషా దినోత్సవం అని ఘనంగా నిర్వహించాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి తులసీనాదం నాయుడు పుష్ప వినతి పత్రాన్ని అందించారు. శనివారం విజయవాడలోని మంత్రిని కలిసి సత్కరించి వినతి పత్రం అందించారు. ఆయన వెంటనే స్పందించి లేఖను విద్యాశాఖామాత్రికి పంపించి చర్చించి తప్పకుండా అన్ని పాఠశాలల్లో తెలుగు భాష దినోత్సవం నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మురళి తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ గ్రామీణ ఉపాధి పనులు వేగవంతం చేయాలి

**పలమనేరు, మేజర్ న్యూస్:** గ్రామీణ ఉపాధి కూలీల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ఉపాధి పనులను వేగవంతం చేయాలని బహుజన రైతు కూలీల సమైఖ్య పలమనేరు నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు శివాడి గోవిందు, డి.వి. మునిరత్నం పేర్కొన్నారు. అందులో భాగంగా శనివారం పలమనేరు పట్టణంలోని జాతీయ మానవ హక్కుల కార్యాలయం నందు సుబ్రమణ్యం అధ్యక్షతన నియోజకవర్గంలో అన్ని మండలాల ఉపాధి కూలీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలా రోజు నుండి అధికారులు ఉపాధి పనులు ప్రజలకు కల్పించకుండా ఆలస్యం చేయడం వలన అనేకమంది చేయడానికి పనులు లేక అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని గ్రామాల్లో ఉపాధి పనులు అంటేనే తెలియని వారు ఉన్నారని దీనికి సంబంధిత అధికారులు వైఫల్యాలే కారణమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉపాధి పనులు పైన గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించకపోవడంతో అసలైన కూలీలు పనులకు దూరమై దళారులు రాజ్యం ఏలుతూ కూలీలకు దక్కాల్సిన లక్షలాది రూపాయలను దొడ్డిదారుల్లో అధికారుల అండదండలతో స్వాహా చేసి ఖజానా నింపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రారంభం నుండి ఉపాధి కూలీలకు ఇస్తున్న కూలి రేట్లు కంటే



అదనముగా చెల్లించాలని కూలీలకు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ పరికరాలు పని దినాలు పెంచాలని పనిచేసే చోట మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పర్మనెంట్ కమిటీని ఎంపిక చేశారు. గౌరవ అధ్యక్షులు బాలయ్య, అధ్యక్షులు శివాడి గోవిందు, కార్యదర్శి డి వి. మునిరత్నం, కోశాధికారి,డి. ప్రమీల, కోఆర్డినేటర్ మణి,పార్థసారధి, కో కన్వీనర్లు టి. మునిరత్నం, పెరుమాళ్, సాంబశివ, కోటీశ్వర్, ఆది శేఖర్, చంద్రబాబుతో పాటు ఆరు మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

# ప్రైవేట్ కాలేజీలు, కాన్వెంట్ల ఫిట్నెస్ లేని బస్సులుకు అపరాద రుసుం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం ప్రైవేట్ కాలేజీలు. కాన్వెంట్లు సంబంధిత ఆర్టీవో బస్సులను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో 9 బస్సులపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఇందులో 5 బస్సులు విద్యార్థులను పరిమితికి మించి తీసుకువెళ్లడం, 2 బస్సులు డ్రైవర్లకు సరైన లైసెన్స్ లేకుండా ఐదు సంవత్సరాల అను భవం లేకుండా నడుపుతున్నట్లు గుర్తించడం జరిగింది. 2 బస్సులకి ట్యాక్స్ చెల్లించకుండా తిరుగుతున్నట్లు గుర్తించి కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ కేసుల ద్వారా టాక్స్ పెనాల్టీలు రూపేనా 70 వేల 400 రూపాయలు వసూలు చేయడం జరిగింది. ఈ తనిఖీలలో చాలా బస్సులలో విద్యార్థులను పరిమితికి మించి తరలిస్తున్నట్లు






గుర్తించాం.ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు. పాఠశాలల యాజమాన్యాలు గమనించి విద్యార్థుల సంఖ్యను అనుసరించి సరిపడా బస్సులు ఏర్పాటు చేసుకోవాలని తనిఖీ అధికారి కోరారు. ఈ తనిఖీలు ప్రతినిత్యం కొనసాగుతాయి తెలిపారు. ఎవరైనా సరియైన రికార్డ్స్ లేకుండా అనుభవం లేని డ్రైవర్లచే పాఠశాల బస్సులను నడిపినట్లు గమనించిన యెడల ఆ వాహనాలను నిర్బంధించడం జరుగుతుంది. పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నియమ నిబంధనలు అనుసరించి వాహనాలు నడిపి విద్యార్థులను క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చవలసిందిగా లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటానని తనిఖీ అధికారి దామోదర్ నాయుడు తెలిపారు.

## శ్రీ సీతా లక్ష్మణ హనుమంతు సమేత

# కోదండరాం స్వామి ఊరేగింపు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** నగరంలో వేలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో తెప్పోత్సవాలు భాగంగా శనివారం ఉదయం సుప్రభాత సేవతో మేల్కొల్పి శుద్ధి, తోమాల, మొదటి గంట, సర్వదర్శనం, అనంతరం ఉత్సవమూర్తులు సీతా లక్ష్మణ హనుమంతు సమేత కోదండ రామస్వామికి స్వప్న న తిరుమంజనం పాలు పెరుగు తేనె హరిద్రవం పసుపు చందనం సుగంధద్రవ్యాలతో నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులు సర్వాంగ సుందరంగా అలంకరించి వేద పండితులు మంత్రోచ్చార మంగళ వాయిద్యాలు మధ్య ఊరేగింపు నిర్వహించారు. భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఊరేగింపు అనంతరం స్వామి వారి పుష్కరిణీలో తెప్పలపై విహరించారు భక్తులు పుష్కరిన్ లో కర్పూర హారతి ఇచ్చి ఓం నమో నారాయణ అంటూ నినాదాలు చేశారు. పుష్కరించుట విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు ఏఈఓ పార్థసారథి, సూపర్నెంట్ సోమశేఖర్, ఆలయ అధికారి సురేష్ బాబు, ప్రధానార్చకులు గోపాల ఆచార్యులు, శబరి, రమేష్ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

